అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 30 ఏప్రిల్ 2023



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



హుజూర్‌నగర్:పట్టణంలోని వివిధ వార్డులలో శనివారం మూడు లక్షల 51 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 9 మందికి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్ రెడ్డి బెల్లంకొండ అమర్ వార్డ్ కౌన్సిలర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక చొరవతో ఈ చెక్కులు త్వరితగతిన మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టె వెంకటనర్సయ్య కౌన్సిలర్లు గుండా పని కుమారి జక్కుల శంబయ్య, ఎరగాని గురవయ్య, వీరపాటి గాయత్రి భాస్కర్, గుంజా భవాని, ములకలపల్లి రాంగోపాల్, తండు సాయిరాం గౌడ్, దండు హరికృష్ణ, బెల్లంకొండ వెంకన్న, అంజి, శ్రీపాద , అర్జున తదితరులు పాల్గొన్నారు.

జేఈఈలో సత్తా చాటిన రేస్ కళాశాల విద్యార్థులు

కోదాడరూరల్:జెఈఈ మెయిన్స్‌లో రేస్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటారని వాగ్దేవి విద్య సంస్థల చైర్మన్ బాజాల వసంత వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రేస్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కళాశాలకు చెందిన కె మహాలక్ష్మి 1180 ర్యాంకు, సాయి దీపిక 1914, సురేష్ రెడ్డి 3289, రామ్ చరణ్ 3466, మహిన్ని 3635, సానియా 4624, ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు మరో 20 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, డీన్.రామకృష్ణ, త్రివేణి కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ మధు, అధ్యాపకులు విజయ్ కుమార్, నరసింహారెడ్డి, ఎంజీ.రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమాచారం లేకుండా మున్సిపల్ సమావేశం వాయిదా

- రివ్యూ మీటింగ్‌లో అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మున్సిపాలిటీ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సి ఉండి.కోరం పూర్తికానందున సమావేశం వాయిదా పడింది.మున్సిపల్ సమావేశంలో పాల్గొనేందుకు అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సైతం హాజరయ్యారు.సమావేశం లేనందున మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి పురపాలక అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందస్తు సమాచారం లేకుండా మున్సిపల్ సమావేశం వాయిదా వేయడంతో అడిషనల్ కలెక్టర్ ముందు తమ ఆవేదనను వ్యక్తం చేసిన ప్రతిపక్ష కౌన్సిలర్లు, కౌన్సిలర్లతో చర్చించకుండా తప్పుడు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఇది మున్సిపాలిటీకి ఒప్పుకునేది లేదని తెగేసి చెప్పారు.ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు అందుకునేందుకు చైర్మన్‌తో పాటు కమిషనర్ ఢిల్లీ వెళ్లి వచ్చినందుకు అక్షరాలా లక్ష రూపాయలు ఖర్చు అయిందంట.ఖర్చు ఎవరివి.మున్సిపల్ వైస్ చైర్మన్ వాహనం నెల కిరాయి రూ.33,000. జీవో ప్రకారం తీసుకోవాలి కానీ చైర్మన్ వాడుతున్న వాహనానికి టాక్సీ బోర్డు ఉన్నదా? లైసెన్స్ కలిగిన డ్రైవర్ ఉన్నారా? వాహనానికి లైసెన్స్ ఉందా? కనీసం కౌన్సిల్ తీర్మానం ఉండాలి కదా! మున్సిపల్ కౌన్సిలర్లకు చెల్లించాల్సిన గౌరవ వేతనం మాత్రం రెగ్యులర్‌గా చెల్లించడం లేదు.ఏదాటిలో జీరాక్స్ పేర రూ.లక్ష బిల్లు పెడుతున్నారు.మున్సిపల్ సిబ్బందికి ఈఎస్ఐ, ఈపీఎఫ్ సైతం చెల్లించకుండా కుమారి కన్సల్టెన్సీకి నెలకు రూ.3 వేలు చెల్లిస్తున్నారు.ఒకే అంతటే ఎంతమంది సిబ్బందికి ఈఎస్ఐ ఈపీఎఫ్ చెల్లిస్తున్నారో వివరాలు తెలియజేయలేదు! మున్సిపాలిటీలో పిచ్చికుక్కలను పట్టుకునే దగ్గర దఫాలుగా పట్టినట్లుగా రూ.1, 57,000 ఖర్చు పెట్టారు.కుక్కలు పట్టినట్లయితే పట్టణ వీధుల్లో తిరుగుతున్న కుక్కలు ఎక్కడి నుంచి వచ్చినట్లు?సీజన్‌లో సిబ్బంది కాకుండా అదనపు సిబ్బందిని నియమిస్తూ అధిక మొత్తంలో కేటాయింపులు ఇస్తున్నారు.(సీజన్‌కి రెండు లక్షల పైగానే) కానీ లేబర్ కాంట్రాక్ట్ విధానం ద్వారా కార్మికులను తీసుకోవాలి కానీ తీసుకోవటం లేదు అంతర్యం ఏమిటి?గతంలో మున్సిపల్ ఏర్పాటుక మున్సిపాలిటీ స్వాగత ఆర్చీలను పెట్టాలని కౌన్సిలర్ల తీర్మానం జరిగిన నేటి వరకు పెట్టలేదు ఎందుకు? మున్సిపాలిటీ ఏర్పాటుక సుమారు 45 ఎకరాలలో లేఅవుట్ పెట్టినట్లుగా సమాచారం.ఈ మూడు సంవత్సరాల కాలంలో ఎలాంటి సమాచారం కౌన్సిల్‌కు ఇవ్వకపోగా మున్సిపల్ చట్టం ప్రకారం లేఅవుట్ నిబంధనల ప్రకారం ఎంత భూమి మున్సిపాలిటీకి వచ్చిందో ఇంతవరకు సమాచారం ఇవ్వలేదు? సంబంధిత అధికారులు ఇట్టి విషయంలో జోక్యం చేసుకొని జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌కౌన్సిలర్లు కోసం చిన్న వెంకటరెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, రెడపంగ నాగయ్య, నూకల సుగుణ, బైరెడ్డి జితేందర్‌రెడ్డి,సీపీఐ(ఎం) కౌన్సిలర్ కొదమగుండ్ల నగేష్ అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. ఎస్ఎఫ్ నిధులతో రోడ్డు నిర్మించే బదులు పట్టణ ప్రజలకు అత్యవసరమైన మంచినీరు ఏర్పాటు చేయాలని, డ్రయినేజీలు,సీసీరోడ్లు వేయాలని కోరారు.

మేడే సందర్భంగా వాడవాడలా ఎర్రజెండాలు ఎగరాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-వలిగొండ



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లోనూ వాడవాడలా ఎర్రజెండాలు ఎగరాలని, బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులకు వివరించాలని,బీజేపీ దుష్ట విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా అన్ని గ్రామాల్లో అన్ని వాడల్లో ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక హక్కుల రక్షణకై నినదించాలని పిలుపునిచ్చారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన 9 ఏండ్ల కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. ఎన్నడూ లేని విధంగా కార్మికులు పనిచేసే వివిధ చోట్ల సమ్మె చేయడానికి, యూనియన్ పెట్టుకోవడానికి హక్కులు లేకుండా చేస్తుందన్నారు.దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల పెరుగుదల జరిగి కార్మికులు పేద ప్రజలు,సామాన్య, మధ్యతరగతి ప్రజలు మూడు పూటలు తిండి తినలేని పరిస్థితులు కల్పించిందన్నారు.పేదలను దోచి కార్పొరేట్లకు అప్పనంగా కారు చౌకగా వివిధ పరిశ్రమలను ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెడుతున్నారు.దేశంలో స్వాతంత్ర్యం రాకముందున్న ప్రభుత్వ రంగసంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి మొత్తం కార్పొరేటీకరణ చేస్తున్నారన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని కోరారు.ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందే కొనుగోలు చేయాలని, వంటనష్టపోయిన రైతులను పరిహారం ఇచ్చి వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మే 2న మండలవ్యాప్తంగా ఐకేపీసింగిల్‌విండో కేంద్రాల్లో సౌకర్యాల కోసం డిమాండ్ డేస్తూ సందర్శన చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు మెగినిపాక గోపాల్ అధ్యక్షత వహించగా మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, కల్లూరి రామచంద్రారెడ్డి,వీరారెడ్డి, మండల కమిటీ సభ్యులు దుబ్బలింగం పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల్లారా ఖబడ్దార్



- మంత్రి జగదీశ్‌రెడ్డిని, అభివృద్ధిని విమర్శిస్తే సహించేది లేదు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

కడుపులో కత్తులు దాచుకొని కలవలేక కలిసి మాది జంగమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఖబడ్దార్ నల్లగొండ జిల్లా అభివృద్ధిని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని ఖబడ్దార్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు.శనివారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ నాయకులు నల్లగొండలో నిర్వహించింది నిరుద్యోగుల నిరసన ర్యాలీ కాదని.. అది రాజకీయ నిరుద్యోగుల ర్యాలీ అని ఎద్దేవా చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రులుగా పని చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డిలు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఏం చేశారో..మంత్రి జగదీశ్‌రెడ్డి ఏం చేశారో ప్రజలకు చెప్పాలన్నారు.మంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఒంటి చేత్తో రూ.40,000 కోట్లతో అభివృద్ధి చేసింది నిజం కాదా? మీ కండ్లకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్టానానికి రూ.వేలకోట్లు ఇచ్చి టీపీసీసీ పదవి తెచ్చుకున్న రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిని విమర్శించే హక్కు లేదన్నారు.ఫ్లోరిన్ సమస్యను తీర్చి మునుగోడు నుంచి గ్రామ గ్రామానికి మిషన్ భగీరథ స్వచ్ఛమైన మంచినీరు అందిస్తూ ఫ్లోరిన్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి జగదీశ్‌రెడ్డిదేనన్నారు.నాడు మంత్రిగా పనిచేసిన జానారెడ్డి నాగార్జునసాగర్ పక్కనే ఉన్న ఏ ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదని నేడు మంత్రి జగదీశ్‌రెడ్డి 50 వేల ఎకరాలకు అందిస్తున్నారన్నారు.మెడికల్ కళాశాల పేరు చెప్పుకొని గెలిచిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏనాడు దాని కోసం ప్రయత్నం చేయలేదని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి జగదీశ్‌రెడ్డి భువనగిరిలో ఎయిమ్స్, నల్లగొండ, సూర్యాపేటలో మెడికల్ కళాశాలలు తీసుకొచ్చారన్నారు.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన హుజూర్‌నగర్ నియోజకవర్గం లోని లిఫ్టుల ప్రాజెక్టుల అభివృద్ధిని పట్టించుకోని నేడు ఇంట్లో కూర్చొని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.నాడు మంత్రులుగా ఉండి ఏ పనులు చేయని వారు నేడు అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరసన నిలిపివేశారన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏ పార్టీకి 12 స్థానాలు వచ్చినది లేదని నేడు మంత్రి జగదీశ్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకున్నారని గుర్తు చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బండారు రాజా, మున్సిపల్ కౌన్సిలర్ అన్నపర్తి రాజేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుంభం రాజేందర్, రమా కిరణ్, గుండవేని కిరణ్‌కుమార్, ఉప్పాలాల్, రఫీ, గట్ల చరణ్, అమరవాది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

- నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ

నవతెలంగాణ-అనంతగిరి

మహిళలు అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమైక్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క మహిళ అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మహిళ అక్షరాస్యత సాధించినప్పుడే కుటుంబం మంచి అభివృద్ధి సాధిస్తుందని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి, ఎమ్మెస్ కమిటీ, వివో కమిటీ, వివోఏ తదితరులు పాల్గొన్నారు.

అది రాజకీయ నిరుద్యోగుల సభ

- అధికారంలోకి రావాలన్న దురుద్దేశంతో ప్రభుత్వంపై అసత్య విమర్శలు
- విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నేతలపై గుత్తా ఫైర్

నవతెలంగాణ-నల్లగొండ



కాంగ్రెస్ పార్టీ నల్లగొండలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన సభ ఆ పార్టీ రాజకీయ నిరుద్యోగుల సభగా సాగిందని, ఎలాగైనా రాష్ట్రంలో అధికారంలోకి రావాలన్న దురుద్దేశంతో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీనియర్లు కే. జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై అసత్య విమర్శలు చేశారని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ నిరసనసభలో కాంగ్రెస్ నాయకులు తమ మధ్య ఐక్యతను చాటుకునే వేదికగా మార్చుకున్నారని విమర్శించారు. మాటలు ముద్దులు పెట్టుకుంటే.. కాళ్ళు తన్నుకున్నట్టుగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించారన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే రాష్ట్రంలో 1,32,000 ఉద్యోగాలు భర్తీ చేశారని, మరో 90 వేల ఉద్యోగాలకు వరుసగా నోటిఫికేషన్లు విడుదల, భర్తీ ప్రక్రియ సాగుతుందన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఒకటి మినహా మిగతా ఉద్యోగ భర్తీ సాఫీగా సాగుతున్న సంగతి వాస్తవం కాదా అన్నారు. గ్రూప్ పరీక్షలు కూడా మళ్లీ కొనసాగుతాయని, ఉద్యోగ భర్తీ ప్రక్రియ ఆగబోదన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ఎవరి పాలన ఏమిటో అర్థం చేసుకునే చైతన్యం ఉందని, కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. అధికార దాహంతో ప్రతిపక్షాలు సీఎం కేసీఆర్ ప్రభుత్వం పై, కుటుంబం పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్ర ప్రగతికి శ్రీ రామ రక్ష అని గ్రామీణ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మతిస్థిమితం, స్థిరత్వం లేని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎప్పుడు ఏం మాట్లాడతాడో ఆ పార్టీ వారికే తెలియదన్నారు. పొద్దున బీఆర్ఎస్‌తో, మధ్యాహ్నం కాంగ్రెస్‌తో, రాత్రి బీజేపీతో సంప్రదింపులు చేయడం ప్రధాని మోదీని, అమిత్ షాను కలవడం ఆయన అస్థిర, మతిభ్రమణ రాజకీయాలకు నిదర్శనమని గుత్తా విమర్శించారు. అధికారం కోసం పగటి కలలు కంటున్న వెంకటరెడ్డి సహా పార్టీ నేతలకు వచ్చే ఎన్నికల్లో మరోసారి నిరాశ తప్పదన్నారు.



జర్నలిస్టులకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద అన్నారు.శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ పిలుపు మేరకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేపైళ్లశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొలుపుల వివేకానంద మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలుస్తూ సమాజానికి నాల్గోస్తంభంగా కొనసాగుతున్న తమకు నిల్వనీడ లేదన్నారు.జర్నలిస్టులు అద్దె భవనాల్లో ఉంటూ ఆర్థికఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించలేని జీవనం సాగిస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు లేదా ఇంటి స్థలం కేటాయిస్తామని చట్టసభ సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు.లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మత్స్యం జలంధర్, జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్‌యాదవ్, ఎండీ ఇస్మాయిల్, మూడుగుల శంకర్, ఎండీ ఇంతియాజ్ పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన జెడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాకేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో శనివారం రెండోరోజు జెడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూర అనురాధ మాట్లాడుతూ హాస్టల్స్ ప్రారంభమయ్యే వరకు అన్ని సంక్షేమ హాస్టళ్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా తగు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పీఎం అభయ పథకం స్వయం ఉపాధి యూనిట్లు దరఖాస్తు చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న హాస్టల్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కోరారు.సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యాలయాలలో అడ్మిషన్స్ పొందుటకు తేదీలను ప్రకటించాలని, సంక్షేమ శాఖలో కొత్త పథకాలు వచ్చినట్లయితే, కార్యక్రమాలు నిర్వహించి, స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని కోరారు.ఐదవ స్థాయి సంఘం చైర్మెన్, బీబీనగర్ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగళ్‌రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లులకు,గర్భిణులకు సరైన పోషణ అందించాలని కోరారు.అంగన్వాడీ టీచర్ ఆయా పోస్టులు ఖాళీలుగా ఉంటుండడం ఎప్పటికప్పుడు భర్తీ చేయాలన్నారు. సదరన్ క్యాంపులు తేదీలను స్థానిక ప్రజాప్రతినిధులకు వెంటనే తెలియజేయాలన్నారు.పోషణ పక్వాడ, బేటి బచావో బేటి పడావో వంటి కార్యక్రమాలను విస్తృతస్థాయిలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు అవగాహన కల్పించాలని కోరారు.మూడో స్థాయి సంఘం వ్యవసాయంపై జెడ్పీ వైస్‌చైర్మెన్ ధనావత్ బిక్కునాయక్ అధ్యక్షతన నిర్వహించారు.వ్యవసాయం దిగుబడిపై అధికారుల అంచనా వేసి సకాలంలో ఏర్పాట్లు ప్రారంభించాలని కోరారు.యాదాద్రి జిల్లాలో రేషన్ కార్డుల బియ్యం కేటాయింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ ద్వారా ధాన్యం సేకరణ చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలని కోరారు.ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు, భువనగిరి, చౌటుప్పల్, మోత్కూరు, వలిగొండ మార్కెట్ కమిటీలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సీహెచ్.కృష్ణారెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మే 4న కలెక్టరేట్ ముందు రిలే నిరాహారదీక్ష

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆయూబ్

నవతెలంగాణ-నల్లగొండ



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో మే 4న నల్లగొండ కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆయూబ్ తెలిపారు. శనివారం నల్గొండలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని అనేకమార్లు ప్రకటనలు చేసిందని, కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. నిత్యం ప్రజాసేవలో అంకితం అవుతున్న జర్నలిస్టులు కిరాయి ఇళ్లలో అద్దెలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని, అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులతో వార్తలు రాయించుకుంటున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు సైతం ఇళ్లస్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలు కేటాయించాలన్నారు. జర్నలిస్టులకు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముందు రిలే నిరాహారదీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జి. వెంకన్న, జిల్లా నాయకులు పుప్పాల మట్టయ్య, జాజాల కృష్ణ, పంచలింగం, మంద సైదులు, జయరాజు, శేఖర్‌రెడ్డి, లింగయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పేదల హక్కుల కోసం పోరాడిన ఆదిరెడ్డి

మునగాల:మునగాల పరగణాలో పేదల ప్రజల హక్కుల కోసం కడదాకా పోరాడిన నిస్వార్థ నాయకులు అమరజీవి ముదిరెడ్డి ఆదిరెడ్డిఅని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అన్నారు. శనివారం ముదిరెడ్డి ఆదిరెడ్డి 26వ వర్ధంతి సభను ఆయన స్వగ్రామమైన నరసింహులగూడెంలో నిర్వహించారు. ఆయన స్మారక స్థూపం వద్ద ఎర్ర జెండాను ఎగురవేసి జోహార్లర్పించారు. ఆయన చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజల పక్షాన నిలబడి నీతి ని జాయితీగా పనిచేయాలని తెలిపారు. భూస్వాముల పెత్తనానికి వ్యతిరేకంగా పేద ప్రజలకు అండగా నిలబడడని ఆయన సేవలను కొనియాడారు. ఆదిరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మునగాల, కొక్కిరేణి, జగన్నాధపురం గ్రామాల్లో ఆదిరెడ్డి వర్ధంతి సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కమిటీ స భ్యులు ఎస్ కే సైదా,బచ్చలకూర నర్సయ్య, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, జూలకంటి కొండారెడ్డి, జూలకంటి విజయలక్ష్మి అబ్రహం, వీరబోయిన వెంకన్న, నందిగామ సైదులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి




- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల బదిలీలపై సెలకొన్న కోర్టు అంశాలను పరిష్కరించి వేసవిలోనే ఉపాధ్యాయుల బదిలీల పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కుటుంబ సంక్షేమనిధి పథకాన్ని ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని కోరారు.సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని,కేజీబీవీ ,మోడల్ స్కూల్స్, గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ముక్కెర యాదయ్య, జిల్లా కోశాధికారి ఐలికాల మల్లేశం, జిల్లా కార్యదర్శి కె.రాజగోపాల్, బి.మత్తయ్య, ఎస్.సుదర్శన్‌రెడ్డి, కె.మమత, పి.వెంకటరెడ్డి, కందినవీన్‌కుమార్, బి.బాలయ్య,శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిల్వర్ మహేష్,సీహెచ్ లక్ష్మి, రమేష్‌బాబు, బి.బాలరాజు, ఎల్.అరుణమ్మ, సీనియర్ నాయకులు పి.నాగార్జున, ,డి.బుచ్చిరెడ్డి, కె.మల్లారెడ్డి, ఎస్.జ్ఞానేశ్వర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కానిస్టేబుల్ తుదిపరీక్షకు ఏర్పాట్లు పూర్తి



- ఎస్పీ కే.అపూర్వ రావు

నవతెలంగాణ-నల్లగొండ

పోలీస్ నియామక మండలి సూచనల ప్రకారం నేడు నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుల్ తుది పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఆమె వివరాలు వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాల వద్దకు గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. రాత పరీక్ష కోసం నల్లగొండ పట్టణ కేంద్రంలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి జిల్లా నుంచి 11,239 మంది అభ్యర్థులు పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్ అన్ని మూసి వేయాలని, పరీక్ష సెంటర్ల వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

భట్టి విక్రమార్కకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్కను శనివారం పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు సిరిగిరి విద్యాసాగర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దూసరి అంజయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బెల్లి లింగస్వామి కరెంటు షాక్‌కు గురై హైదరాబాదు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం ఆయనను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాంద్ర గ్రామ సర్పంచ్ దొండ సౌమ్య-రమేష్ ఉన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో కేఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ



జేఈఈ మెయిన్స్‌లో స్థానిక కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ శనివారం తెలిపారు. కళాశాలకు చెందిన డీ.అంజి కుమార్ 98.83శాతంతో 2,535 ఆల్ ఇండియా ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఎం. రాకిన్ 11,349 ర్యాంకు, ఎస్.ఇందు 20,336 ర్యాంకు, ఎం. సాయి విశ్వ 22,487, ఆర్.అఖిల 25,229 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు ఎం .అభినయరెడ్డి, ఎం.శ్రీజ, ఎం.అక్షిత 30వేలకుపైగా 30 మంది ర్యాంకు సాధించి అడ్వాన్స్ ఎంపికయ్యారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతోపాటు డైరెక్టర్లు టీ. హనుమంతరెడ్డి, పీఎల్ఎన్ రెడ్డి, పీ. నరేందర్ రెడ్డి, చైతన్యలు అభినందించారు.

జగన్మోహన్‌రెడ్డి మృతి సీపీఐ(ఎం)కి తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

జగన్మోహన్‌రెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. తిప్పర్తి మండలం దుప్పలపల్లి ఉపసర్పంచ్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సిరిగిరి జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహానికి శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి అన్నారు. పేద ప్రజలకు దుప్పలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాలు



పంచడంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, ఎండీ.సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, నాయకులు తుమ్మల పద్మ, మండల కార్యదర్శి మన్న బిక్షం, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నన్నూరి అంజిరెడ్డి, కాసాని రాములు, భీమగాని శ్రీనివాస్, మండల నాయకులు భీమగాని గణేష్, దొంగరి వెంకన్న, శాఖ కార్యదర్శి మైల సైదులు, శంకరచారి, యాదగిరి రెడ్డి, వెంకన్న సింహాద్రి, బ్రహ్మచారి, సాంబయ్య, శ్రీను, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

నవతెలంగాణ-కేతెపల్లి



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండలం భీమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా రూ.45 లక్షలతో అభివృద్ధి చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఆటవస్తువులను పంపిణీ చేశారు. అనంతరం కేతపల్లి మండల కేంద్రంలో రూ.25 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గొప్పని స్వర్ణలత, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, భీమారం గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరమళ్ళ వేంకటేశ్వర్లు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మోడల్ ఎంసెట్ పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యూటిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాల వెంకటేశ్వర్లు అన్నారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గౌతమి జూనియర్ కళాశాలలో మోడల్ ఎంసెట్ పరీక్షను శనివారం నిర్వహించారు. ఎంసెట్ ప్రశ్నాపత్రాలు విడుదల చేసిన అనంతరం పేరమళ్ళ వేంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఇలాంటి ప్రతిభా పరీక్షలను బాగా రాయాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఎంసెట్ పరీక్షలో మంచి ఫలితాలు వస్తే మంచి కళాశాలలో ఇంజనీరింగ్ కాలేజీలో సీటు లభిస్తుందని అన్నారు. పాలక ప్రభుత్వాన్ని విద్యార్థుల తరుపున డిమాండ్ చేస్తూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఎంతగానో డబ్బులు ఖర్చు చేసి చదువుకుంటుంటే ప్రశ్న పత్రాలు లికేజి సమస్య వేంటాడుతుందనీ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పోటి పరిక్షలు, ఇతర పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేసే విధంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థులు పోరాడుతారని హమి ఇచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రం లో సుమారు 500 మంది ఈ మోడల్ ఎంసెట్ పరీక్షను సద్వినియోగం చేసూకుంటున్నారని తెలిపారు. పోరాటాలే కాకుండా విద్యార్థులకు ఇలాంటి మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ కమిటినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌతమి జూనియర్ కళాశాల డైరెక్టర్ రమణారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షా, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, కోరె రమేష్, రవిందర్, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కతాల్ గూడలోని బాలాజీ రైస్ మిల్లులో ధాన్యం దిగుమతులను పరిశీలించారు.



బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కేరాఫ్ రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని నిమ్మ మార్కెట్ యార్డులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యాపారవేత్తలను రాజకీయ నాయకులను భయభ్రాంతులకు గురిచేసే బ్లాక్ మెయిలర్ రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. శుక్రవారం నల్లగొండలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ నిరసన సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఓటుకు నోటు కేసులో పట్టపగలు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ప్రజలే కాదు మొదట నీ పార్టీలోనే నిన్ను సహించే పరిస్థితి లేదన్నారు. నీ పార్టీని సక్రమ మార్గంలో పెట్టుకొని తర్వాత ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తే మంచిదన్నారు. ఉద్యమ నాయకుడు మంత్రి జగదీశ్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు పై రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు మురారి శెట్టి కృష్ణమూర్తి, కొండ శ్రీను, కందాల భిక్షం రెడ్డి పాల్గొన్నారు.

1న బైక్ ర్యాలీ

- కరపత్రం విడుదల

నవతెలంగాణ-నల్లగొండ



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మే 1న నల్లగొండ పట్టణంలో జరిగే కార్మిక బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్లో బైక్ ర్యాలీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అనేకమంది వీరుల పోరాట ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని నేటి బీజేపీ ప్రభుత్వం తొలగించాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. అనేక చట్టాలను మార్పులు చేస్తూ యజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు పై మే డే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మే 1న నల్లగొండ పట్టణంలో వివిధ యూనియన్లు ఉదయం 8 గంటల వరకు జెండావిష్కరణలు పూర్తిచేసుకుని 9 గంటలకు దొడ్డి కొమరయ్య భవన్ నుండి ప్రారంభమయ్యే బైక్ ర్యాలీలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, దాసోజు బ్రహ్మచారి, శంషుద్దీన్, సురేష్, సోమయాచారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా...?

- ఎంపీ కోమటిరెడ్డికి ఎమ్మెల్యే కంచర్ల, జెడ్పీ చైర్మెన్ బండ సవాల్

నవతెలంగాణ-నల్లగొండ



గడిచిన 20 సంవత్సరాలలో నువ్వు చేయని అభివృద్ధి కార్యక్రమాలను నేను నాలుగున్నర సంవత్సరాలలోనే పూర్తి చేశానని, దీనిపై నల్లగొండ పట్టణంలో ఏ సెంటర్లోనైనా బహిరంగ చర్చకు సిద్ధమేనా అని నలగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నల్లగొండ అభివృద్ధి కోసం రాజీనామా చేసి ప్రాణ త్యాగానికి సిద్ధంగా ఉన్నానని దీనికి నువ్వు సిద్ధమేనా అని కోమటిరెడ్డిని హెచ్చరించారు. కాంగ్రెస్లో గెలిచి నమ్మకద్రోహం చేసిన కుటుంబం మీది కాదా అని ప్రశ్నించారు. ఎప్పుడు మోసం పూరిత మాటలే తప్ప నీవు చేసింది శూన్యమని విమర్శించారు. అభివృద్ధి ప్రదాత మంత్రి జగదీశ్‌రెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. కోమటిరెడ్డి ఇంతకీ నీవు ఏ పార్టీలో ఉన్నా ఓ ముందు ప్రజలకు తెలపాలని పేర్కొన్నారు. దమ్ముంటే నల్లగొండ నుంచి పోటీ చెయ్ ప్రజలు నిన్ను చిత్తుగా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నల్లగొండ అభివృద్ధి కోసం ప్రాణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని అభివృద్ధి చేయలేకపోతే తల తీసి పక్కన పెడతానని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తన తమ్ముడి గెలుపు కోసం బిజెపికి ఓటు వేయమని చెప్పిన ఘన చరిత్ర నీది నీ చరిత్ర ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు ప్రజా సమస్యలపై అవగాహన లేదు

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



కాంగ్రెస్ నాయకులకు ప్రజా సమస్యలపై అవగాహన లేదని రేవంత్ రెడ్డి నిరుద్యోగ సభ పెట్టి వ్యక్తిగత ప్రచారం చేసుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ నిరసన సభ పెట్టి నిరుద్యోగులకు ఎలాంటి హామీ ఇవ్వకుండా కేవలం వాళ్ళ డబ్బా వాళ్లే కొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. రెండు పర్యాయాలు ప్రజలు ఛీ కొట్టిన కాంగ్రెస్ వైఖరి మారలేదని దుయ్యబట్టారు . గతంలో కమీషన్లు బుక్కిన చరిత్ర కాంగ్రెస్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ప్రతిపక్ష హెూదాలో గౌరవంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు నారి నరసింహ, పోలోజు వెంకటాచారి మహేందర్ రెడ్డి ఆకుతోట వెంకటేశ్వర్లు,మారగొని అంజయ్య,కంచర్ల శ్రవణ్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- విద్య, వైద్యం, పర్యాటక హబ్‌గా నల్లగొండ
- మే 15న జిల్లాకు కేటీఆర్ రాక
- రూ. 713 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని విద్య వైద్యం పర్యాటక హబ్‌గా నల్లగొండ కాబోతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విచ్ఛిన్నమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి 90శాతం పనులను పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలినాళ్లలోనే రూ.4.20 కోట్లతో వాహనాలు, శానిటైజేషన్ మెటీరియల్ కొనుగోలు చేసి ప్రతి వార్డ్‌కు కేటాయించామన్నారు. నల్లగొండలో రెండవ పైప్లైన్ ద్వారా డే బై డే మంచినీళ్లు ఇస్తున్నామని రానున్న రోజుల్లో ప్రతిరోజు మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో పార్కుల అభివృద్ధితో పాటు రోడ్ల విస్తరణ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం 65 జిమ్‌లను నెలకొల్పామన్నారు. 240 విజన్‌తో పనిచేస్తున్నామని అప్పటివరకు పదివేల కుటుంబాలు పెరిగే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ముందు చూపుతో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి వైపు పరుగులు వేస్తున్నామన్నారు. మే 15వ తేదీన రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ నల్లగొండకు రానున్నారని, అదే రోజు నల్లగొండ పట్టణ అభివృద్ధికి రూ. 713 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మంత్రి కేటీఆర్ ను ఒప్పించి నలగొండ పట్టణంలోని ప్రతి వార్డుకు కోటి నిధులను విడుదల చేయించి అన్ని విధాలుగా అవార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. నల్లగొండ పట్టణంలో 16 లింకు రోడ్లను పది మీటర్ల రోడ్డుగా మారుస్తున్నామని 2020 నాటికి నల్గొండలో 10 లక్షల జనాభా దాటిపోతుందన్నారు. నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మొదటి సైదిరెడ్డి మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సహకారంతో పట్టణం నలుమూలల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డిసెంబర్ నెలలో ప్రారంభమైన అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని రోడ్డు విస్తరణ పార్కులు ఐటి హబ్బి కళాశాల నూతన భవన నిర్మాణం మర్రిగూడ బైపాస్ నుంచి గడియారం చౌరస్తా వరకు రోడ్ల విస్తరణ పూర్తి చేసామన్నారు. గడియారం సెంటర్లో రూ.130 కోట్లతో కళాభారతి పనులకు శంకుస్థాపన చేయనున్నామన్నారు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మెయిన్ రోడ్స్ ను తీర్చిదిద్దుతున్నారు కానీ వార్డులలో సమస్యలు విపరీతంగా ఉన్నాయన్నారు. మెయిన్ రోడ్డు నుంచి కాలనీలకు వెళ్లాలంటే అప్రోచ్ రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాలాలు జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో వివేకానంద నగర్ కాలనీ, యాటకన్నారెడ్డి కాలనీ ప్రజలు వరదనీటితో సమస్యలు ఎదుర్కొంటున్నారని యూజీడీ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ విషయంలో ప్రజల నుంచి అబ్జెక్షన్స్ వస్తున్నాయని రైతుల భూముల ధరలు తగ్గే అవకాశం ఉందని ఆమోదయోగ్యంగా మాస్టర్ ప్లాన్ రూపొందించారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమణాచారి, వైస్ చైర్మెన్ రమేష్ గౌడ్, డిఈ రాములు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



అధిక తూకం వేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధిక తూకం వేసిన, ప్రామాణికం కానీ వేయింగ్ మిషన్లను వాడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ పీ. రామకృష్ణ హెచ్చరించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం చర్ల గౌరారంలో ఇద్దరు రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్‌పెక్టర్ కొనుగోలు కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. 1.50 కేజీల నుండి 2.5 కేజీలను అధికంగా తూకం వేసినట్లు గుర్తించారు. దీనికి కారణమైన ఐకేపీ నిరోహకులపై లీగల్ మెట్రాలజీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ పై 20 కేజీల తూకం సరిగ్గా ఉందని రైతులకు చూపించిన అనంతరం తూకం ప్రారంభించాలని సూచించారు.



వృత్తిదారుల మహాసభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

జనగాంలో జరిగే రజక వృత్తిదారుల 3 వ మహాసభలకు చిట్యాల రజక వృత్తి దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు యాదయ్య, జిల్లా నాయకులు అక్కనపల్లి నాగయ్య, రుద్రారపు పెద్దులు, ఎలికట్టే ఎంపీటీసీ మెంబరు గొలనుకొండ దశరథ, నాయకులు పాలమాకుల అర్జున్, ఐతరాజు బిక్షం తరలి వెళ్లారు.

ఆర్ఎంపీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

చిట్యాలటౌన్ : ఆర్ఎంపీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. శనివారం గ్రామీణ వైద్యుల సంఘం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల పట్టనంలోని వీజీఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన సుశ్రీత గ్రామీణ వైద్యుల సంఘము కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొనా మాట్లాడారు. గ్రామాలలో, గ్రామీణ ప్రజలకు ఆర్ఎంపీ వైద్యులు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడరు. ఆర్ఎంపీ ల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డిని సుశ్రీత వైద్యుల సంఘం సభ్యులు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యులు కల్లూరి కుమారస్వామి, వెన్నపూసల మల్లేశం, కేఎస్ శివ, కుర్రే రవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో నల్లగొండ అభివృద్ధి

చిట్యాలటౌన్ : కాంగ్రెస్ పార్టీ నేతలు, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నల్లగొండ జిల్లా అభివృద్ధి సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో జరిగిందని తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలో జరిగిందని తెలిపారు.

'నవతెలంగాణ' కథనానికి స్పందన

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల కేంద్రంలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నెలకొని ఉన్న సమస్యలపై శుక్రవారం నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన లారీలు రాకపోవడంతో నిలిచిన ధాన్యం కొనుగోలు అనే కథనానికి స్పందించి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు శనివారం నాంపల్లి మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులను వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ధాన్యం ఎగుమతి చేయడానికి లారీలు రాకపోవడానికి గల కారణాలను సంబంధిత అధికారుల నుండి తెలుసుకొని వెంటనే లారీలను పంపించాలని, రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, సీఈవో శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

జేపీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

- శాంతియుత నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలం ముగిసినందున వీరందరినీ వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె రెండు రోజు చేరుకున్న సందర్భంగా శనివారం నల్లగొండ మండల సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, పోతెపాక వినోద్ కుమార్‌తో కలిసి సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో పంచాయతీరాజ్ విభాగం పనులతో పాటు ఇతర శాఖల విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వానికి పేరు తెస్తున్న పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా ఉండడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల కోఆర్డినేటర్స్ టి. ఉపేందర్ రెడ్డి, ఎస్ వెంకన్న, బి సుజిత, జి వెంకటేష్, సిహెచ్ రాజశేఖర్‌లి తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు

జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శీను

తిరుమలగిరిసాగర్ : గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగ భద్రత కల్పించాలని శాంతియుతంగా చేస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శీను, మండల కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ తెలిపారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సీపీఐ(ఎం) మండల కమిటీ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలేరవి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, జటావత్ రవి నాయక్, అంబోతు శ్రీను నాయక్, ఓ పి ఎస్, జెపిఎస్ మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ఎస్ఆర్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జేఈఈ మెయిన్స్ ఫలితాలు శనివారం విడుదల కాగా ఎస్ఆర్ విద్యా సంస్థల నల్లగొండ విద్యార్థికి ఆలిండియా ర్యాంకు సాధించారు. ఎస్ఆర్ నల్లగొండ బ్రాంచ్‌లో ఇంటర్ సెకండియర్ పూర్తి చేసుకున్న ఎస్.దత్తు జేఈఈ మెయిన్స్ విభాగంలో మొదటి ప్రయత్నంలోనే ఎస్టి క్యాటగిరిలో ఆలిండియా స్థాయిలో 481వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. అదే విధంగా మరో విద్యార్థి శేఖర్ కూడా ఎస్సి విభాగంలో 5013వ ర్యాంకు సాధించారాని, కళాశాల నల్లగొండ జోనల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కళాశాల స్థాపించిన మొదటి బ్యాచ్‌లో 17 మంది విద్యార్థులు మెయిన్స్ పరీక్ష రాయగా అందులో 9 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్‌కి సెలెక్ట్ అవ్వడంతో పాటు అందులో ఆరుగురు విద్యార్థులు ఎన్ఐటీలలో సీటు సాధిస్తారని యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ ఆర్ విద్యాసంస్థలు 100 లోపు 7 ర్యాంకులు సాధించిందని యాజమాన్యం తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి ,నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఎఓ సరితారెడ్డిలతో పాటు అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
ఆదివారం 30 ఏప్రిల్ 2023



ధాన్యం కొనుగోలుకేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని బొల్లంపల్లి,అడివెంల, వేల్పుచర్ల గ్రామాల్లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ యాదగిరిరెడ్డి సందర్శించి పరిశీలి ంచారు. వాతావరణంలో మార్పులు ఏర్పడ్డాయని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు జాగ్రత్తలు పాటించాలని, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట గ్రామాలు చెందిన ఐకేపీ నిర్వాహకులు, రైతులు ఉన్నారు.



ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-అనంతగిరి

మండల పరిధిలోని వాయిల సింగారంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు చొరవతో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని శనివారం తహసిల్దార్ సంతోష్ కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో చుట్టుపక్కల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత 20 రోజులు గా ఐకెపి కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలని రైతులు ఎంపీపీతో విన్నవించుకున్నట్లు తెలిపారు. అధికారులతో మాట్లాడి ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని వాయిల సింగారంలో ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. ఆయా గ్రామాల రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అఖిలపక్ష రైతు వేదిక కమిటీ తాటిపాముల వ్యవస్థాపక అధ్యక్షులు బందెల దేవరాజ్ డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో శనివారం అఖిలపక్ష రైతు వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్లు కొనుగోలును త్వరగా పూర్తి చేయండి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ పరిధిలో చేపట్టిన వడ్లు కొనుగోలు సెంటర్ ఏదైతే ఉందో కనీసం ఇప్పటివరకు రైతులు పండించిన పంటను కోసుకొచ్చి పీఏసీఎస్ ఏర్పాటు చేసిన సెంటర్ స్థలంలో పోస్తే వడ్లను కాంట పెట్టకపోవడం దుర్మార్గమని రైతులు లబోదిబో ఏడుస్తూ మొత్తుకుంటున్నారన్నారు. అయినా రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బందెల రవి, సీపీఐ(ఎం) గ్రామశాఖ అధ్యక్షులు బందెల అబ్రహం,ఎన్ఎస్‌యూఐ జిల్లా జనరల్ సెక్రెటరీ సర్దార్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



జనాభా లెక్కలు కులాల వారీగా లెక్కించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

జనాభా లెక్కల్లో కులాల వారీగా లెక్కించాలని బీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు.ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరి మండలకేంద్రంలోని జలాల్‌పురం గ్రామంలో బీసీ నాయకులతో, కులసంఘం నాయకులతో కుల గణన కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తినేని హనుమంతు,బీఆర్ఎస్ బీసీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు దాచేపల్లి వెంకన్న, బొడ్డు సైదులు,వార్డు సభ్యులు వేముల అశోక్,చేగాని శ్రీనివాస్, మాత్రసాని అంజయ్య, నల్లమాస శ్రీనివాస్ కర్రె కిట్టయ్య, కర్రె రాజీవ్, గాదరబోయిన లింగయ్యయాదవ్, వంగర బ్రహ్మం, తాళ్లపల్లి లింగయ్య, కులసంఘం నాయకులు పాల్గొన్నారు.



దేశాన్ని కాపాడుకునే బాధ్యత పజలపై ఉంది

• సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉన్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం భూపేష్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మే ఒకటి నుండి ఏడు వరకు ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడే ఉత్సవాలను నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సిపిఐ పార్టీ శ్రేణులు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు వాడవాడల ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్,మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, రైతు సంఘం జిల్లా నాయకులు బొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మోతె

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు సైదులు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలో 1886 సంవత్సరంలో 18 గంటలు పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని చేసిన పోరాట ఫలితంగానే మేడే ఆవిర్భవించిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు మోటారు సైకిళ్ళు వెంటనే ఇవ్వాలని కోరారు. వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.ఉపేందర్, నార్ల రంగయ్య, జి.శ్రీనివాస్, కె.అంజి,



ఎస్‌డి.జాని పాల్గొన్నారు.

ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు .మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మండలంలోని జలాల్‌పురం గ్రామంలో మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీలను శనివారం ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా కొమ్ము భిక్షపతి, ఉపాధ్యక్షులు కొమ్ము సుమన్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము వెంకట్, ఐదుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్నమాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు,జలాల్‌పురం గ్రామ కులపెద్దలు,కొమ్ము నర్సన్న, ఎర్రబెల్లి శ్రీనివాస్, కొమ్ము నాగార్జున, కొమ్ము వెంకన్న, కొమ్ము ఎల్లన్న, కొమ్ము సోమయ్య, పాలడుగు సోమయ్య, చిరంజీవి, అయితే విష్ణు, కొమ్ము రవి, కొమ్ము ఐలయ్య, కొమ్ము కార్తీక్, కొమ్ము చింటూ, కొమ్ము నర్సయ్య పాల్గొన్నారు.

సచివాలయ ప్రారంభం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

కోదాడరూరల్ :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ ప్రారంభోత్సవ సందర్భంగా పట్టణంలోని నయానగర్ లో బాప్టిస్ట్ చర్చి ఆవరణలో జిల్లా యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ వీ.యేసయ్య ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ క్రిస్టియన్ నాయకుల సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు అబ్రహం, చిలుకూరు మండల అధ్యక్షులు రమేష్, అనంతగిరి మండల అధ్యక్షులు రామారావు, పట్టణ ఉపాధ్యక్షులు ప్రభుదాస్, సెక్రటరీ సురేష్ బాబు, పౌలు

ఆదిరెడ్డి ఆశయ సాధన కోసం పోరాడాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మునగాల పరగణా సీపీఐ(ఎం) నాయకులు, రైతు సంఘం మాజీ నాయకులు, నర్సింహులగూడెం గ్రామానికి చెందిన ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధన కోసం పోరాటాలనుఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.ముదిరెడ్డి ఆదిరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలోని ఎంవీఎన్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడారు. కోదాడ డివిజన్ మునగాల పరగణాలో ప్రభుత్వ, బంచరాయి, పోరంబోకు,దేవాలయ భూముల్లో ఎర్రజెండాలు పాతి పేదలకు వందలాది ఎకరాలు భూములు పంచారన్నారు.కోదాడ డివిజన్ వ్యాప్తంగా పార్టీ ఉద్యమ నిర్మాణంలో పోరాటాలలో ఆదిరెడ్డి కృషి మరువలేనిన్నారు. వ్యవసాయ కార్మికులకు కూలి రేట్ల పెంపు కోసం కూలీలను సమీకరించి, రైతాంగానికి ఎరువులు విత్తనాలు, గిట్టుబాటు ధరల కోసం ఉద్యమాలు నిర్వహించారన్నారు.పేదలను సమీకరించి పోరాటాల నిర్వహిస్తూ సీపీఐ(ఎం)ను బలోపేతం చేస్తున్న సందర్భంలో ఓర్వలేని భూస్వాములు ,కాంగ్రెస్ గూండాలు కలిసి ఆయన్ను అతికిరాతకంగా హత్య చేశారని తెలిపారు.ఆదిరెడ్డిని హత్య చేసి 26 ఏండ్లవుతున్నప్పటికీ నేటికీ ఆయన స్ఫూర్తితో మునగాల పరగణాలో పార్టీ



పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.హత్యలతో ప్రజా ఉద్యమాలను పోరాటాలను ఆపలేరనిన్నారు.భౌతికంగా ఆయన లేకున్నా ఆశయాలు ఉన్నాయన్నారు.వాటి సాధన కోసం పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవిందు, మేకనబోయిన శేఖర్, చినపంగి నర్సయ్య, వీరబోయిన రవి,జిల్లపల్లి నర్సింహారావు,ధనియాకుల శ్రీకాంత్, పట్టణ నాయకులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

• కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

నిర్ణీత సమయంలో ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని మిల్లర్ల యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆదేశించారు. శనివారం పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులోని శ్రీ వెంకటలక్ష్మి రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్, ఐకెపి సెంటర్ల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసి మిల్లులకు తరలించే విషయంలో కొమరబండ శ్రీ వెంకటలక్ష్మి రైస్ మిల్లులో దిగుమతి జరిగే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్ణీత సమయంలో ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని మిల్లర్ల యాజమాన్యాన్ని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఐకెపి, పిఎసిఎస్ సెంటర్ వాళ్లు సహకరించాలి అని అన్నారు. ఆయన వెంట ఆర్డీఓ కిషోర్ కుమార్, తాసిల్దార్ శ్రీనివాస శర్మ, డీటీలు చల్లా శ్రీనివాస్, రామిరెడ్డి, అనిల్



బాబు, ఆర్ ఐ ప్రసాద్, సిసి విక్రమ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఓటుహక్కుపై అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

ఓటుహక్కుపై ప్రజలను చైతన్యపరిచి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని సూర్యాపేట ఆర్డీఓ రాజేంద్రకుమార్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, ప్రతినిధులకు ఓటరు జాబితా పై నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఓటరు జాబితాలో చేపట్టే మార్పులు నిరంతరంగా కొనసాగుతుందన్నారు.ఓటరు జాబితా మార్పుల ప్రక్రియలో వివిధ రాజకీయ పార్టీలు అధికారులకు సహకరించాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 316 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సంవత్సరంలో నాలుగు సార్లు పైగా ఓటరు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారిని పేరు తొలగించడం కోసం బీఎల్ఓల విచారణ అనంతరం తొలగించాలన్నారు.ఇతర ప్రాంతాలకు వెళ్ళిన ఓటర్లు వారు ఫారం ఎనిమిది ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులపై బీఎల్ఓలు తగిన శ్రద్ధ పెట్టాలన్నారు.త్వరలో ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని అందుకోసం అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రతినిధులను సమావేశాలకు ఆహ్వానించాలన్నారు.ఓటరు నమోదుగా ఎక్కువగా ఉన్న పోలింగ్ బూతులను గుర్తించి ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం అదనపు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలన్నారు.ఈవీఎం లను పరిశీలించినప్పుడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులను పిలువాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి ఏఆర్వోలు రాజకీయ పార్టీల నుండి వచ్చే ఫిర్యాదులపై స్పందించాలన్నారు. ఓటరు జాబితా నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మహమ్మద్అలీ, రవీందర్‌రెడ్డి, వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలని సూర్యాపేట ఆర్డీవో రాజేంద్రకుమార్ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు.అకాల వర్షాల దృష్ట్యా రైతులు ఇబ్బందులు పడకుండా కాంటాలు వేసి ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు.గన్నీబ్యాగులు, లారీల కొరత లేకుండా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చూడాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ఇటీవల వాతావరణంలో మార్పులు వస్తున్న దృష్ట్యా ముందస్తుగా ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులన్ని కల్పించాలన్నారు.ఈ మేరకు ధాన్యం కొనుగోలుకేంద్రాలకు ఎంత శాతం మేర ధాన్యం వచ్చిందని ఎంతవరకు లారీలలో తరలించారని విషయాలపై కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో విషయాలు తెలుసుకున్నారు. ధాన్యం తరలించేందుకు వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంప్రసాద్‌తో పాటు ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

మండలంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరుతూ సీపీఐ(ఎం), రైతుసంఘం మండలకమిటీల ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండలపరిధిలోని నేలపట్ల, కుంట్లగూడెం, మందోళ్లగూడెం, జైకేసారం, ఎస్.లింగోటం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, రెడ్డిబావి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడారు. రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షులు చీరిక సంజీవరెడ్డి, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు రాగీరు కిష్టయ్య, చీరిక అలివేలు, కొండె శ్రీశైలం, అంతటి అశోక్, చెన్నబోయిన వెంకటేశం, పొట్ట శ్రీను, మాడగోని మారయ్య, బోరెం నర్సిరెడ్డి, యాట ముత్యాలు, శ్రీనివాస్‌రెడ్డి, సామిడి నాగరాజురెడ్డి, గోవర్ధన్, దశరథ, మధు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర కొనుగోలు చేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మోతె

ఇటీవల కురిసిన అకాలవర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రూ.15 వేలివ్వాలని,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి కోరారు.శనివారం మండలంలోని ఇవాళపురం గ్రామంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల కురిసిన వడగండ్లవానకు, ఈదురు గాలులకు వేలాది ఎకరాల్లో వరి, మిర్చి, మామిడి,నిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి సిద్ధం చేసిన పంటలు తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.ఆ పంటలను మద్దతు ధరలకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పకృతి వైపరీత్యంగా భావించి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.బీజేపీ ప్రభుత్వం రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చడం ఆపి తమ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ఎకరానికి కనీసం 15 రూపాయలు ఇచ్చి విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.ప్రభుత్వ అధికారులు నష్టపోయిన పంటలను పూర్తిగా నమోదు చేయడం లేదని, నాలుగెకరాల పంటను కోల్పోతే ఒకట్రెండు ఎకరాలను మాత్రమే నమోదు చేస్తున్నారని విమర్శించారు. రైతులకు న్యాయం జరగకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా మేడే ఉత్సవాలు నిర్వహి ంచాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి ముల్కూర్ గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, నాగమల్లయ్య, సోమగాని మల్లయ్య, కె.గోపయ్య చర్లపల్లి మల్లయ్య, కొండ రాములు, వెలుగు మధు, చేగువేరా, బూడిద లింగయ్య ,బాపనపల్లి నాగయ్య, ఎస్‌కె.జాన్‌బీ, కొండ భాస్కర్, ముల్కూరు మణెమ్మ, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎర్ర జెండా ముద్దుబిడ్డ ముదిరెడ్డి ఆదిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎర్రజెండా ముద్దుబిడ్డ మునగాల పారగణ విప్లవ వీరుడు ముదిరెడ్డి ఆదిరెడ్డి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలోపార్టీ కార్యాలయంలో ముదిరెడ్డి ఆదిరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆదిరెడ్డి సేవలను కొనియాడారు. ఆదిరెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండలతో ముందుకు వెళ్తుందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ఎం .ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెల్ది పద్మావతి, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు జె .సాయికుమార్, వెంకన్న, శ్రీనివాస్, శరభందరెడ్డి, సత్తిరెడ్డి, కొండల్, ఉపేందర్ ,వీరబాబు, తిరపయ్య, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలులో అలసత్వం ప్రదర్శించొద్దు

• అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు

నవతెలంగాణ-చివ్వెంల

ధాన్యం కొనుగోలులో అలసత్వం ప్రదర్శించకుండా త్వరత్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చివ్వెంల, పిల్లలజగ్గుతండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని సూచించారు.అకాలవర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆయన వెంట తహసీల్దార్ రంగారావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ కార్యదర్శి జూలకంటి శ్యాంసుందర్ రెడ్డి,డైరెక్టర్ శ్రీను, సిబ్బంది మహేందర్, వీరన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైస్‌బాగ్, పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం పనిగిరి అనాథ ఆశ్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కందుకూరి లక్ష్మయ్య మంగమ్మ పెండ్లి రోజు సందర్భంగా రైస్ బ్యాగ్,ఫ్రూట్స్ పంపిణీ, వాటర్ బాటిల్స్,బెడ్స్ పంపిణీ చేశారు.దాత లక్ష్మయ్యను లయన్స్ క్లబ్ వారు పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు.అదేవిధంగా డాక్టర్ కిరణ్ బర్త్ డే సందర్భంగా తిరుమలగిరి లయన్స్ క్లబ్ వారు వెడ్డింగ్ డే దంపతులకు శాలువాతో సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్ మాట్లాడుతూ మ్యారేజ్ డే సందర్భంగా అనాథాశ్రమంలో ప్రోగ్రాం చేద్దామని అడగగానే స్పందించారన్నారు. వారికి మా క్లబ్ తరపున 100 ఇయర్స్ ఇలాగే మ్యారేజ్ డేలు



జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు.ఇలాగే ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంగా పేదలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్ ,కార్యదర్శి అయిత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, లయన్ కృష్ణమాచారి, లయన్ మంద పద్మారెడ్డి, లయన్ కందుకూరి లక్ష్మయ్య, లయన్ నాగరాజుగౌడ్,మంగమ్మ ఆశ్రమం చైర్మెన్ పాల్గొన్నారు.

కేసీఆర్ గద్దె దిగడం ఖాయం

ఆలేరురూరల్:రాష్ట్రంలో కేసీఆర్ గద్దెదిగే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.9ఏండ్లు తెలంగాణ రాష్ట్రంలో పాలన చేసిన సీఎం కేసీఆర్ మూడు నెలల్లో ఎలక్షన్ కోడ్ వస్తుందని,జరగనున్న ఎన్నికల్లో కేసీఆర్ గద్దెదిగడం ఖాయమన్నారు.కాంగ్రెస్‌అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ శంకరయ్య, పాలసెంటర్ మాజీ చైర్మెన్ గాజుల దశరథ,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి,అధ్యక్షురాలు దీప, నాయకులు గణేష్, రంగయ్య,అంజయ్య భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పేదలపక్షపాతి సీఎం కేసీఆర్



మోటకొండూర్ : తెలంగాణలో నిరుపేదల పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని ప్రభుత్వ విప్ గింగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మోటకొండూరు మండలం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆమె ప్రారంభించి లబ్దిదారు లకు పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ఇందిర, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బోట్ల యాదయ్య, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో వీరస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు వడ్డే బోయిన శ్రీలత, పన్నాల బాయమ్మ, బాలసిద్దులు, ఎంపీటీసీ అంజిరెడ్డి, కో ఆప్షన్‌సభ్యుడు బురాన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

- దేవాలయాలను అపవిత్రం చేయొద్దు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హితవు పలికారు.యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని ఆయన భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డితో కలిసి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా దేవాలయంలో పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ, యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారు మా ఇలవేల్పు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రేపు సెక్రెటేరియట్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ఆ భవనం నుండి మంచి పాలన అందించాలని దేవున్ని కోరుకున్నట్టు తెలిపారు.అలాగే సీఎం కేసీఆర్ దార్శనికతతో రాష్ట్రం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందాలని ఆ దేవున్ని ప్రార్థించానని మంత్రి చెప్పారు.దేవుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ప్రతిపక్షాలు చీటికి మాటికి దేవాలయాల పేర్లు చెప్పి, సందర్భించి చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. దేవాలయాలను అపవిత్రం చేస్తున్నాయన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో మంచిగుణపాఠం చెబుతారన్నారు.తాను కేసీఆర్ స్ఫూర్తితో పాలకుర్తి నియోజకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి పరుస్తున్నానని తెలిపారు.అంతకు ముందు మంత్రికి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.స్వామి వారి పట్టువస్త్రాలతో ఆశీర్వచనం అందించారు.

ఎర్రభూపాల్‌రెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-అడ్డగూడూరు



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎర్రభూపాల్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిలా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎర్ర భూపాల్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకుని శనివారం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ ఎర్ర భూపాల్‌రెడ్డి 1950 నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ కోటమర్తి గ్రామంలో కౌసల్యదేవి మీద పోరాటం చేసి ఆమె దున్ని పేదలకు పంచిన నాయకుడన్నారు.అలాంటి నాయకున్ని కోల్పోవడం బాధాకరమన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరి బాలరాజు,దాసరి పాండు మాట్లాడుతూ భూపాల్‌రెడ్డి నిరాడంబర జీవితాన్ని గడిపి కోటమర్తి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంలో క్రియాశీలకంగా పని చేశారన్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నా అధైర్యపడకుండా పార్టీ ఎదుగుదలకు కృషిచేశారన్నారు.అనంతరం కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య భూపాలరెడ్డి భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీసభ్యులు బొల్లు యాదగిరి,మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, మండల కమిటీ సభ్యులు భూపతి నర్సయ్య,చిత్తలూరి మల్లయ్య,స్వామి, కోటమర్తి శాఖ కార్యదర్శి కందుల ఐళ్ళమల్లు, సభ్యులు నాగార్జున్, నర్సిరెడ్డి,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ రాచకొండరమేష్, బొమ్మగానిలక్ష్మయ్య, రవీందర్‌రావు, రాంకుమార్‌రెడ్డి, సర్పంచ్ చిప్పలపల్లి బాలు,తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న గొంగిడి దంపతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి దంపతులు కృషి చేస్తున్నారని ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రజల యోగక్షేమాల కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం పనిచేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మించి ప్రతి శనివారం సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే సునీత, హిల్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ట్రై సైకిళ్లు, నిరుద్యోగ యువతకు వివిధ సంస్థల, కంపెనీల ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి, పరిశ్రమల యజమానులను పిలిపించి నియోజకవర్గ కేంద్రంలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు.ఆలేరు పట్టణంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, ఆలేరు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిరుద్యోగులకు గ్రూప్ వన్, టూ, త్రీ ,ఫోర్ ఉద్యోగాలలో అవకాశాలు పొందేందుకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారన్నారు.అయినప్పటికీ కొందరు పని కట్టుకొని గొంగిడి దంపతులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.బీఆర్ఎస్ బలగం చూస్తూ ఊరుకోదని విమర్శలను తిప్పి కొడుతుందని హెచ్చరించారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఏ ప్రభుత్వ ఉద్యోగానికి లేని ప్రొబేషన్ కాలాన్ని పంచాయతీ కార్యదర్శులకు విధించడం దారుణమని, వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రెండో రోజు సమ్మెలో భాగంగా శనివారం సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలిపి, పూలమాలలేసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ రేగ్యులరైజ్ చేయకపోవడంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొహిబిషన్ ఎత్తివేసి రెగ్యులరైజ్ చేయకపోవడం మూలంగా అనేక మంది తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు.గ్రామంలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నా వారిని కనీసం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం ఏంటని ప్రశ్నించారు.ఓపీఎస్‌లను జేపీఎస్‌లుగా మార్చి నాలుగూ సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించి, మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోరాటానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్ యాదాసు కవితయాదయ్య, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్లూరి నగేష్, దుబ్బాక ఉపసర్పంచ్ గుండాల భిక్షం, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్:అవుట్‌సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన శాంతియుత నిరవధిక సమ్మె రెండోరోజుకు చేరింది.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాహుల్‌రెడ్డి, మహేందర్, మల్లేష్, ఇందిరా, స్వప్న,తిరుమలాచారి, శ్రీకాంత్‌రెడ్డి, కనకరాజు, శ్రీలత, మీనా,సర్వర్‌నాయక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :2023 ఏప్రిల్ 11 నాటికి జూనియర్, అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు నాలుగేండ్ల ప్రొహిబిషన్ పీరియడ్ పూర్తయినందున రెగ్యులర్ చేయాలని కోరుతూ ఈనెల 28 నుంచి నిరవధిక సమ్మె చేపట్టగా శనివారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి.కాగా నిరవధిక సమ్మెకు గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు మహేందర్ మాట్లాడారు.కార్యదర్శులను వెంటనే నాలుగేండ్ల సర్వీస్‌తో రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ధర్నాకు అన్ని రకాల ప్రజా సంఘాలు, వర్గాలు మద్దతు ఇస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దాసరి పద్మారెడ్డి, అనిల్, లోకేష్, రాజు, చంద్రయ్య, శేఖర్, ఆమని, కవిత, సాజిత, మంజుల, స్వాతి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వడ్ల కొనుగోలుకేంద్రాలను ప్రారంభించి, మార్కెట్ కొచ్చిన వడ్లను వెంటనే తూకం వేసి తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలపరిధిలోని నమాత్‌పల్లి, బస్వాపురం గ్రామాలలో మార్కెట్లను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను అన్ని గ్రామాల్లో తక్షణమే ప్రారంభించాలని కోరారు. తడిసిన ప్రతిగింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన వరి పంటకు, తోటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి 7,000 కేంద్రాలు తెరిచామని, కొనుగోలు కూడా ప్రారంభం చేశామని ప్రభుత్వం చేసిన ప్రకటన వాస్తవాలకు దూరంగా ఉందన్నారు. మార్కెట్లలోకి ధాన్యం తెచ్చి 30 రోజులైనా ధాన్యం కొనకపోవడంతో రైతులు మార్కెట్లలోనే ఉండి ధాన్యం కాపలాకాస్తు న్నారన్నారు.తెచ్చిన వడ్ల నిల్వ చేయడానికి ఒక్కో రైతు వేలాది రూపాయలు పట్టాలకు అవుతున్నా యన్నారు.ప్రభుత్వం నుండి మార్కెట్లోకి తెచ్చిన ధాన్యంనిల్వ చేసుకోవడానికి తగిన ఏర్పాట్లు లేకపోవడంతో రెండు రోజులుగా అకాల వర్షాల వల్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం తడిచి పోయిందన్నారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతులకు జరిగిన నష్టాన్ని కమిటీలే భరించాలని డిమాండ్ చేశారు.మ్యాచర్‌తో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, రైతుసంఘం మండలఅధ్యక్షులు జిట్టా అంజిరెడ్డి,సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేష్, నమాత్‌పల్లి గ్రామ శాఖ కార్యదర్శి ఎల్లాంల వెంకటేశ్, బసవపురం గ్రామశాఖ కార్యదర్శి నరాలచంద్రయ్య, రెండు గ్రామాలకు సంబంధించిన సీపీఐ(ఎం) గ్రామ నాయకులు మచ్చ మధు, ఐతరాజు కిష్టయ్య, బీనబోయిన ముత్యం ప్రకాష్, రైతులు గాండ్ల నర్సింహ, ఎల్లాంలశేఖర్, నాగుదేవి, కంబాలపల్లిపద్మమ్మ, నాగుసునీత, ఎల్లాంల ఐలమ్మ, కంబాలపల్లి లలిత, నాగు నరేష్, కోయగూర ఆంజనేయులు, రాసాల దయాకర్, ఉడుత జహంగీర్, గడమీది నర్సింహ, మచ్చ చంద్రమౌళి పాల్గొన్నారు.

చరిత్ర పుటల్లో బెల్లిలలిత పేరు చిరస్మరణీయం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

చరిత్ర పుటల్లో బెల్లి లలిత పేరు చిరస్మరణీయమని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తంగెల్లపల్లి రవికుమార్ అన్నారు.శనివారం తెలంగాణ గానకోకిల బెల్లి లలిత 49వ జయంతిని పురస్కరించుకుని భువనగిరి అమరవీలస్థూపం వద్ద వేడుకలు నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావులరాజు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా తంగళ్ళపల్లి హాజరై మాట్లాడారు.తెలంగాణలో నిరంకుశ వ్యవస్థ అమలవుతున్న సమయంలో బెల్లి లలిత తన పాటలతో అనేక మందిని చైతన్యపరిచిందన్నారు.భువనగిరి గడ్డపై తాను గళమెత్తితే, సాధారణ ప్రజల్లో సైతం పిడికిలెత్తి జై కొట్టి వారి హక్కుల కొరకు పోరాడాలనే ధైర్యం పొందేవారన్నారు.అప్రజాస్వామిక మూకలు తనను ముక్కలు చేయగలిగారని, ఆమె ఆశయాన్ని ముక్కలు చేయలేక పోయారని ఆమె కోరుకున్న ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికి రాజ్యం బందీల చేతుల్లోకి పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, బెల్లి లలిత కుటుంబ సభ్యులు బెల్లి చంద్రశేఖర్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ వైస్‌చైర్మెన్ కొలుపుల వివేకానంద, వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ డైరెక్టర్ చల్లగురుగుల రఘుబాబు, పుట్టా వీరేశ్‌యాదవ్, ర్యాకల శ్రీనివాస్, సబంకార్ వెంకటేష్, బాత్క అశోక్, గుండెబోయిన సురేష్ యాదవ్, గుమ్మిడిల్లీ రమేష్, చందుపట్ల శివ పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలో గొల్లకురుమనాయకుల ఆధ్వర్యంలో బెల్లి లలిత చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పుట్ట వీరేష్‌యాదవ్, ర్యాకల శ్రీనివాస్ కురుమ, గుండెబోయిన సురేశ్‌యాదవ్,బెల్లిచంద్రశేఖర్, బాత్క అశోక్‌యాదవ్, శ్రీరాంశరత్‌యాదవ్, బెల్లి మధుకర్‌యాదవ్, రసాల భాగ్యరాజుయాదవ్, రాముయాదవ్, గొల్ల కురుమ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ఉదయం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్‌తో ఫోన్‌లో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులు అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, రచ్చ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

పీపుల్స్ మార్చు పాదయాత్రను జయప్రదం చేయాలి

ఆలేరురూరల్: ఈనెల 30, మే ఒకటో తేదీన జరిగే సీఎల్పీ నేత బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చు పాదయాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోస్ రాజు వెంకటేశ్వరరాజు శనివారం కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన పెంబర్తి నుండి కాకతీయ తోరణం దగ్గర నుండి శ్రీనివాసపురం, పటేల్‌గూడెం,గుడ్లగూడెం గ్రామాల మీదుగా 8 కిలోమీటర్లు ఆలేరు మండలానికి పాదయాత్ర వస్తుందని తెలిపారు.మే ఒకటో తేదీన కొలనుపాక గ్రామం, రాజానగరం మీదుగా ఎనిమిది కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్:ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, జిల్లా నాయకులు గుండు భిక్షపతి ఆధ్వర్యంలో మేడే విజయవంతం కోసం కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జనార్దన్,జిల్లా అధ్యక్షుడు యాకుబ్,జిల్లా నాయకులు శ్రీహరి, అంజయ్య, సత్యనారాయణ, రమేష్, మార్కండేయ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

వలిగొండ రూరల్: మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మదిరే గోలిగూడెంలో నిన్న మొన్న కురిసిన అకాల వర్షానికి రైతుల యొక్క ధాన్యం మొత్తం కూడా పూర్తిగా తడిసి మొలకలు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం వారు విలేకర్లతో తమ ఆవేదనను వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు కొలను వెంకటరెడ్డి, మన్నెం రాంరెడ్డి, కంచి రాములు, పైళ్ల రాంరెడ్డి, కొంతం ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ తెలంగాణలో చేరిక

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం నుండి పలు పార్టీలకు సంబంధించిన నాయకులు వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల శనివారం బచ్చన్నపేట మండలంలో 20 మంది చేరారు.ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గ్యార నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కడకల రమేష్,మహిళా అధ్యక్షురాలు పద్మ,సరిత వివిధ మండల లఅధ్యక్షులు తోటకూరి రవి, రంగాల శ్రీను, ప్రధానకార్యదర్శి గొల్లపల్లి ప్రసాద్, నాయకులు గంపల రంజిత్ ,గ్యార ప్రవీణ్,విజయ్, ప్రభుదాసు, బాబు, విష్ణు, సంతోష్ ,పురుషోత్తం, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మే 5 నుండి ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం గ్రామపంచాయతీ కారోబార్‌లు, సిబ్బంది శనివారం భువనగిరి మండలంలోని ఎంపీడీఓకు,ఎంపీఓకు మే 5వ తేదీ నుండి సమ్మెకు దిగుతున్నామని సమ్మె నోటీస్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రత్నపురం పద్మారావు, కార్యదర్శులు వి.బాల్‌రెడ్డి, మచ్చ ఎల్లేష్, కుంసోతి శంకర్, బి.స్వామి, సర్దార్ రాము పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలు విజయవంతం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర రెండవ మహాసభలు విజయవంతంగా జరిగాయని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడాల భిక్షపతి, బి.భాస్కర్ అన్నారు.శనివారం ఆలేరు పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు .మహాసభల విజయవంతం చేసిన రైతు కూలీలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో రైతు వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు .విద్యుత్ సంస్కరణల బిల్లును ప్రభుత్వం రైతుల మీద భారాన్ని మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ లోఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐకేఎంఎస్ పూర్తి మద్దతును తెలుపుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, సహాయకార్యదర్శి గౌని ఐలయ్య, కోశాధికారి దేశెట్టి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణంలో వర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో శనివారం ఉదయం ఒక గంటపాటు భారీ వర్షం కురిసింది.ఎదురుగాళ్లతో కూడిన వర్షం రావడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.రోడ్లన్నీ జలమయమయ్యాయి.అకాలవర్షంతో ఆలేరు మార్కెట్లో ధాన్యం కుప్పలు తడిశాయి.వర్షం కారణంగా కుప్పలు తడవడంతో ధాన్యం ఆరబట్టేందుకు, ఎత్తేందుకు తాడిపత్రులకు కిరాయిలకు, ఆరబోత ఎత్తేందుకు కూలీలకు మరింత భారం కానుందని రైతులు వాపోతున్నారు.ధాన్యం ఎండితే గాని కొనేది లేదని మార్కెట్ అధికారులు చెబుతున్నారని రైతులు చెప్పారు.మార్కెట్‌లో ధాన్యాన్ని యధావిధిగా కొనుగోలు చేయాలని రైతుల కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా ఉండే పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయం దగ్గర పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె శిబిరానికి సీపీఐ(ఎం) నాయకులు వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేకపోతే ప్రజలు చాలా ఇబ్బందులుపడ్తారని తెలిపారు. కార్యదర్శులకు సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు చీరిక సంజీవరెడ్డి, రాగీరు కిష్టయ్య, చీరిక అలివేలు, సామిడి నాగరాజురెడ్డి, అంతటి అశోక్, మాడగోని మారయ్య ఉన్నారు.

పాలకీడు:గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ రెగ్యులర్ కాని జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లు జ్యోతి,నాగ పద్మజ,సైదులు,మధు,నాగార్జున, జూనియర్ పంచాయతీ కార్యదర్శి లు నరేందర్,వినయ్, బ్రహ్మాచారి, నాగులమీరా, సైద, రవిచంద్ర,బాబు, అనూష,గీత, సునీత, విజయలక్ష్మి, నాగలక్ష్మి, లక్ష్మి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : జూనియర్ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారిని రెగ్యులర్ చేయాలని మండల పరిధిలోని కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయం ముందు శనివారం సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఇందిరా, నరేష్, ఏం. శేఖర్, ఏం.కపిల్, ఐ.నాగమణి, ఎం. రేణుక, ఏం.సునీత తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల:న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగింది.అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు భక్కయ్య ,అశోక్,మధు,అరవింద్,రజినీ,సంతోష్ , కవిత,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి:తెలంగాణ జల నిపుణుడు ఆర్.విద్యాసాగర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆర్.విద్యాసాగర్‌రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.తెలంగాణను సస్యశ్యామలం చేసే దిశగా సీఎం కేసీఆర్ శ్రమిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్, బత్తుల జలంధర్, నాయకులు ఎల్లబోయిన బిక్షం, కటకం సూరయ్య, తునికి నాగరాజు, గోపగాని వెంకన్న, తడకమల్ల రవికుమార్, ఆకారపు భాస్కర్, మల్లెపాక వెంకన్న, బొంకురి జలంధర్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల:జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసు వెంటనే క్రమబద్ధీకరించాలని మండల పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షుడు మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన దీక్ష చేపట్టారు.శనివారమూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె కొనసాగింది.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు రమేష్, తరుణ్, మంగమ్మ, బద్దంఉమా, పుష్ప, లలిత తదితరులు పాల్గొన్నారు.

మోతె: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రెండవ రోజు సమ్మె కొనసాగింది.ఈ కార్యక్రమంలో సొందు సురేష్, నరేష్, నాగరాజు, సతీష్‌రెడ్డి,సంపత్, దేవేందర్, పూర్ణచంద్రరావు, తిరుపతి, కవిత పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

మే 4న చండూరు మండలకేంద్రంలో జరిగే సీపీఐ బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి కోరారు. శనివారం చౌటుప్పల్ మండలకేంద్రంలోని బస్టాండ్ ముందు బహిరంగ సభను జయప్రదం చేయాలని వాల్‌పోస్టర్లను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, రొండి నర్సింహా, నీల బిక్షపతి, ఎస్ఎ.రహమాన్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, మంకులు, బుచ్చయ్య, యాదయ్య పాల్గొన్నారు.

మణికాంత్‌రెడ్డి అంత్యక్రియలు పూర్తి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పిలిప్పైన్స్‌లో మరణించిన వైద్య విద్యార్థి గూడూరు మణికాంత్‌రెడ్డి అంత్యక్రియలు శనివారం స్వగ్రామం పోచంపల్లి మండల పరిధిలోరామలింగంపల్లి గ్రామంలో శోక సముద్రం మధ్య ముగిశాయి.ఫిలిప్పైన్‌లో వైద్యవిద్యనభ్యసించడానికి వెళ్లి ఈనెల 23న అనుమానాస్పదంగా మరణించారు.ఫిలిప్పైన్స్ నుంచి స్వస్థలానికి మృతదేహం శనివారం తెల్లవారుజామున చేరుకుంది.స్వగ్రామం రామలింగంపల్లిలో అంత్యక్రియలు ముగిసాయి.ఉన్నత చదువుల కోసం వెళ్లి ప్రయోజకుడిగా తిరిగి వస్తాడనుకున్న కొడుకు మృతి చెంది రావడంతో తల్లిదండ్రుల శోకాన్ని ఆపడం ఎవరి తరం కాలేదు. స్వస్థలానికి మృతదేహాన్ని రప్పించడానికి సహకరించిన బీజేపీ నాయకులు గూడూరు నారాయణరెడ్డికి, మంత్రి కేటీఆర్‌కు మృతుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడనా మేడే జెండాలు ఎగురవేయాలి



నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని ఊరూరా, వాడవాడనా మేడే జెండాలు ఎగురవేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు.శనివారం మండలకేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్మికులకు, శ్రమజీవులకు ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో మండలకార్యదర్శి చౌడబోయిన కనకయ్య,తెడ్డఆంజనేయులు, గ్రామ శాఖ కార్యదర్శులు పరుశరాములు, ఆంజనేయులు, రాజారెడ్డి, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు బోల్లపల్లి అశోక్ కోరారు.శనివారం కాంగ్రెస్ మండల కార్యాలయంలో సమావేశం నిర్వహించగా పాల్గొని మాట్లాడారు .కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్మిక సంఘం మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చుక్క స్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి నుచ్చు నాగయ్యయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, ఉపాధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, గూమిడెల్లి రమేష్, రావులనందు, బబ్బూరి నర్సింహ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : 137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు కోరారు.శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో పెరిగి పోతున్న హిందూ పాసిస్ట్ విధానాలను నిరసిస్తూ 137వ మేడేను కార్మికులు జరుపుకోవాలన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీసవేతనచట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.నేడు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పడం,వారిని రోడ్లపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు.

భువనగిరిరూరల్ :మే ఒకటో తేదీన మేడేను విజయవంతం చేయాలని భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉల్లి మాధవ్‌రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు.మే 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అ రోజు ప్రతి మండలకేంద్రంలో జెండావిష్కరణ చేయాలని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్తా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల వర్కర్ రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష, ఊరగంటి స్వామి, సిరిపంగవెంకటేష్, యట కృష్ణ, సోములు, మలేష్, గంగాదేవి మలేష్, అనంతరెడ్డి, చంద్రయ్య, విజయ్, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

కోదాడరూరల్:పట్టణంలోని లాల్ బంగ్లాలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయు) ఆధ్వర్యంలో 137 వ మేడే పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు మాట్లాడారు. శ్రమజీవుల పోరాట దినమైన మేడే ను ఘనంగా నిర్వహించాలన్నారు. మే డే సందర్భంగా వాడవాడలా ఎర్రజెండాను సమున్నతంగా ఎత్తు పట్టి కార్మిక, కర్షక వర్గం తమ హక్కుల కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమిస్తామని ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, విజయ్, మైసయ్య, కొండలు, రామారావు, వీరబాబు, ఖాసిం,నరేష్, నందు,వెంకన్న, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ మహిళా కన్వీనర్‌గా శకుంతలారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన కేతిరెడ్డి శకుంతలారెడ్డిని మహిళా కాంగ్రెస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించినట్లు మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు తెలిపారు. ఈ మేరకు ఆమెకు శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శకుంతలారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా శకుంతలా రెడ్డి నియామకం పట్ల పార్టీ నాయకులు కిషన్‌రావు, కందుల కోటిరెడ్డి, త్రిపురం అంజన్ రెడ్డి, పాకాల పరమేష్, బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, దామోదర్ రెడ్డి, గోపిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బారెడ్డి విఠల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మాతాశిశు దవాఖానను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలో మాతాశిశు దవాఖానను ఏర్పాటు చేయాలని జెడ్పీటీసీ కుడుదుల నగేష్ కోరారు.శుక్రవారం జిల్లా పరిషత్ నాల్గో స్థాయి సంఘం సమావేశం జిల్లా పరిషత్‌లో నిర్వహించి మాట్లాడారు.వైద్యం, విద్య ప్రొహిబిషన్ పొల్యూషన్ అంశాలపై చర్చించారు .ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని భర్తీ చేయాలని, విద్యాపరంగా పాఠశాల పునర్‌ప్రారంభం కాకముందే యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలనికోరారు.ఎక్సైజ్ ప్రొహిబిషన్ వారిని గ్రామాలలో యువకులు పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ,గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు గ్రామాలలోకి చేరకుండా గ్రామాల్లోని రిటైర్డ్ ఉద్యోగులు,కోఆప్షన్‌సభ్యులను సేవలకు వినియోగించుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణభరోసా సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మే 7న హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బెహన్జికుమారి మాయావతి ముఖ్యఅతిథిగా పాల్గొనే తెలంగాణ భరోసా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్ కోరారు.శనివారం జిల్లాకేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ అద్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి బండారు రవివర్దన్, జిల్లా ప్రధానకార్యదర్శి బిచ్చాల మహేష్, జిల్లా కోశాధికారి వడ్డేపల్లి దాసు, సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య, భువనగిరి నియోజకవర్గ కోశాధికారి బండారు జహంగీర్, భువనగిరి మండలఅధ్యక్షులు, సిలివేరు నర్సింగరావు, భువనగిరి పట్టణ అధ్యక్షుడు బర్రె నగేష్, పట్టణ ఉపాధ్యక్షులు సంపత్‌గౌడ్, టౌన్‌కార్యదర్శి పల్లెర్ల స్వామి, బీవీఎఫ్ భువనగిరి పట్టణ అధ్యక్షులు సిలివేరు మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలో శనివారం జవహర్ నవోదయ పరీక్షలు అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు ఒక సెంటర్‌ను కేటాయించారు.నియోజకవర్గపరిధిలోని తొమ్మిది మండలాల విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు.మొత్తం 233 విద్యార్థుల పరీక్ష హాజరుకానుండగా 198 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారని పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ గుజ్జా భాస్కర్ తెలిపారు.

పీఆర్టీయూటీస్ మండల అధ్యక్షుడుగా పరశురామ్‌గౌడ్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



పీఆర్టీయూ టీఎస్ మండల నూతన అధ్యక్షుడి మండలంలోని యల్లాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొక్క పరశురాంగౌడ్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవన్‌లో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సదర్భంగా పరుశురాంగౌడ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి కృత్ణతలు తెలిపారు.

బొడ్రాయి పండుగ ఉత్సవాల్లో ప్రియదర్శని మేడి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి పండుగలో శనివారం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మేడి కి చీర సారె పెట్టి ఆశీర్వదించారు. గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బొడ్రాయి మహోత్సవ కార్యక్రమం ఆహ్వానం మేరకు ప్రియదర్శిని మేడి వచ్చి బొడ్రాయి ఉత్సవంలో పాల్గొని గ్రామస్తుల్లో నూతన ఉత్సాహాన్ని తెచ్చారు. గ్రామ నాయకులు స్వాగతం పలికారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రియదర్శిని మేడి తో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, గ్రామస్తులు మేడి శ్రీను, మేడి విరస్వామి, మేఖం శేఖర్, నందిపాటి హరీష్ బిఎస్పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చింతపల్లి

వివోఎల సమస్యను తక్షణమే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి, సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో వివోఏలు చేస్తున్న సమ్మెకు బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సహ ఇంచార్జ్ తిరుపతి గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్,మండల ఉపద్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్, సత్యం, వీరేంద్ర తదితులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో ఐకెపి, వీఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 13వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వీఓఏలు బిక్షటన చేసి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సంఘీభావం తెలిపి విఓఎ ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల, పానుగంటి పద్మ, మల్కిరెడ్డి శోభ, వ్యాసం మానస, డబ్బు జ్యోతి, కడారి యాదమ్మ, శాంతి, సరిత, అయితగోని విజయ, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : వివో ఎ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె గురువారం 13వ రోజు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పి.యాదగిరి ,మానుక ఆహల్య పెండ్యాల లలిత,మిట్టపల్లి అరుణ,లెంకల రాణి, బోయపల్లి అమృత, నేర్లకంటి మోక్షారాణి,దొంతగాని శశికళ, జక్కలి యాదమ్మ, ఇడెం పుష్ప కుమారి, మాదగోని అరుణ, పాల్వాయి లక్ష్మి, సుగుణ, జెట్టి పద్మ, డోనాల కరుణ, నారపాక నిర్మల,ఎస్ లింగయ్య,పులిజాల జ్యోతి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ జేఎఫ్‌ఎఫ్‌లో 848 వ ర్యాంక్

నవతెలంగాణ-చండూరు



స్థానిక కృష్ణవేణి స్కూల్ కరస్పాండెంట్ గొట్టిపర్తి చంద్రశేఖర్ స్వప్న, కుమారుడు ఐఐటి జేఎఫ్ఎఫ్ మెయిన్స్ 2023 జాతీయ స్థాయిలో జరిగిన ఎగ్జామ్ లో ఆల్ ఇండియా డిపిసి కేటగిరిలో 99.63 పర్సంటేజ్ తో 225/300 మార్కులతో 848 వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా ఆ స్కూల్ స్టాఫ్ అభినందనలు తెలిపారు. ఆ స్కూల్ కరెస్పాండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆల్ ఇండియా లెవెల్ టాప్ -3 నిట్ నందు సీటు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



జోహార్ నవోదయ గురుకుల పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశించేందుకోనం శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహించగా ఈ పరీక్షకు 149 మంది విద్యార్థులకు గాను 130 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షా కేంద్రం సిఎస్ మంద సత్యనారాయణ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష సమయంలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తెలపకుండా ప్రశాంతంగా పరీక్ష నిర్వహించినట్లు వారు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు కుళ్లిన గుడ్లు సరఫరా

- నాణ్యత లేని గుడ్లతో లబ్ధిదారులు ఇబ్బందులు
- ఏజన్సీ నిర్వాహకుల నిర్లక్ష్యం
- గుడ్లను పర్యవేక్షించని అధికారులు
- పోతునూరు అంగనివాడి కేంద్రంలో కుళ్ళిన కోడిగుడ్లు

నవతెలంగాణ-పెద్దవూర



అంగన్‌వాడీ కేంద్రాలకు కుళ్లిన గుడ్లు సరఫరా అవుతున్నాయి. పోతునూరు గ్రామంలో మినీ అంగని వాడి కేంద్రంలో శుక్రవారం కుళ్లినగుడ్లు అందాయని అంగన్వాడీ కార్యకర్త తెలిపారు. నిత్యం ఏదో ఒకచోట కుళ్లిన గుడ్లు బయటపడుతున్నాయి. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లను సరఫరా చేస్తున్నారు. నియోజకవర్గములో ఓ ఏజెన్సీకి గుడ్లు సరఫరా బాధ్యతను అధికారులు అప్పగించారు. కానీ వారు నాణ్యమైన గుడ్లను సేకరించి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరాచేయాల్సి ఉండగా కమీషన్లకు ఆశపడి ఏజెన్సీ నిర్వాహకులు చిన్నపాటి, నాసిరకం గుడ్లను తక్కువ ధరకు కొనుగోలుచేసి అంగన్వాడీలకు సరఫరా చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించు కోవడం లేదు.

నాణ్యత లేని గుడ్లు

అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు నాణ్య మైన పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యం ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు సాగడం లేదు. మండలంలో 72 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటికి ప్రతీనెలా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏజన్సీల ద్వారా గుడ్లు సరఫరా జరుగుతుంది. అయితే గుడ్లు నాణ్యత లేక పోవడం వేసవికాలం కావడంతో లోపల గుడ్లు కుళ్లిపోయి ఉండడంతో ఏజన్సీ వారు ఆవేమీ చూసుకోకుండా అలానే సరఫరా చేస్తున్నారు. బయట మనం కొనే గుడ్లు లావుగాపైన పెంకు కొంచెం మందంగా ఉంటాయి. కానీ అంగనివాడి కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లు తీస్తుంటేనే పగిలి పోతున్నాయని టీచర్లు చెపుతున్నారు. అంగనివాడి కేంద్రాలకు వచ్చే గుడ్లు కాంట్రాక్టర్ కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యత లేని గుడ్లు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అంగనివాడి కేంద్రాలలో సరైన వసతులు లేకపోవడంతో సెంటర్లకి ఇచ్చిన ఫ్యాన్లు మూన్నాళ్ల ముచ్చటగానే పోయాయి.

అధికారులు నిర్లక్ష్యం

అధికారుల నిర్లక్ష్యం ఇక్కడ స్పష్టంగా కనబడుతోంది. గుడ్లు వచ్చినప్పుడు అవి ఎలా ఉన్నాయి. నాణ్యతతో ఉన్నాయా..పెద్దగా ఉన్నాయా, చిన్నగా ఉన్నాయా అనే పర్యవేక్షణ అధికారులు చేయక పోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పోతునూరు పంచాయతీకి సంబంధించి అంగన్‌వాడీ-02 కేంద్రంలో కుళ్లిన గుడ్లు దర్శమిచ్చాయి. ఈ నెల 10న కేంద్రానికి గుడ్లు సరఫరా అయినప్పటికీ అంగన్‌వాడి కేంద్రంలో వసతులు లేక గుడ్లు కుళ్లిపోయి పురుగులు పట్టాయి. దీంతో గర్భిణులు, బాలింతలు అంగనివాడి టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కుళ్లిపోయిన గుడ్లు వచ్చినట్లు తెలియదు చర్యలు తీసుకుంటాం

ఏసీడీపీఓ సువర్ణ

పోతూనూరులో కుళ్లి పోయిన గుడ్లు వచ్చిన విషయం మాకు తెలియదు. విచారణ చేపడతాం. ఎక్కడ ఏమి జరిగింది తెలుసుకోని తగిన చర్యలు తీసుకుంటాం.

అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలి

నవతెలంగాణ-దేవరకొండ

అంగన్వాడి సెంటర్లకు మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పెర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. మే నెలలో ఎండలు చాలా తీవ్రంగా ఉన్నందున అంగన్వాడీ కేంద్రాలకు చిన్న పిల్లలు రావడం ఇబ్బందిగా ఉంటుందని, ఎండ వేడిగా తట్టుకోలేక పిల్లలు ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. మే నెల మొత్తం అంగన్వాడి సెంటర్లకు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని దేవేందర్ రెడ్డి కోరారు.

పేరెపెల్లి సర్పంచ్ సోదరుడు మృతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పేరేపల్లి గ్రామ సర్పంచ్ అంతటి వెంకటేశంగౌడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తమ్ముడు అంతటి నాగరాజు గుండెపోటుతో మరణించారు. శనివారం నకరేకల్ మాజీ శాసన సభ్యులు ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ కాటన్ వెంకటేశం, జెడ్పిటిసి సుంకర యాదగిరి, ధనమ్మ, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఏంబాయ్ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, తాళ్లవెళ్ల ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టుగా కొలుకులపల్లి కొండల్

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కోల్కులపల్లి కొండల్ సాక్షి రిపోర్టర్ కు శనివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో అంబేద్కర్ జయంతి స్ఫూర్తి పురస్కారాలు తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్. ఉస్మానియా జేఏసీల చేతుల మీదుగా అవార్డు అందజేశారు. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని గన్ను కంటే పెన్ను గొప్పదని సిద్ధాంతాన్ని నమ్మి ప్రతినిత్యం ప్రజల మధ్యనే ఉంటూ చీకట్లను చిదివేస్తూ ప్రజల సమస్యలను అక్షర రూపంగా మార్చి అవినీతిపరుల చేసేటువంటి అవినీతిని ఎప్పటికప్పుడు సమాజానికి తెలియపరుస్తూ వ్రాస్తున్న కథనాలకు అవార్డు అందించడం చాలా సంతోషకరమని ఎంతోమంది హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా సాయినాధుని వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ షిరిడి సాయిబాబా 16వ వార్షికోత్సవం సరస్వతి దేవి అష్టమ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఐశ్వర్య సాయి మందిరంలో అందరంగా వైభవంగా ప్రారంభించారు. శనివారం ఉదయం కాకడ హారతి సాయినాధునికి అభిషేకం అష్టోత్తర శతనామావళి గోపూజ కార్యక్రమం అన్నప్రసాద వితరణ నిర్వహించారు గానామృతం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, ట్రస్ట్ చైర్మన్ కాసం లింగయ్య, ప్రతినిధులు బొల్లం సత్తయ్య యాదవ్, యాట మధుసూదన్ రెడ్డి, ముప్పారపు శ్రీనివాస్, వనమా వెంకటేశ్వర్లు, బండారు వేణుగోపాల్, తొనుపునూరి శ్రీనివాస్, కందగట్ల శ్రీధర్, బ్రహ్మ దేవర వేణు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె

నవతెలంగాణ-నాంపల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు రెండవ రోజు శనివారం నాంపల్లి మండల కేంద్రంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెపిఎస్‌లు అజయ్ కుమార్, అశోక్, మంజుల, హనుమంతు, నజీరా, సంధ్య పంచాయతీ కార్యదర్శులు పెద్దలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : జూనియర్ పంచాయతీ సెక్రెటరీలను రెగ్యులర్ ఉత్తర్వులు ఇచ్చేవరకు శాంతియుత సమ్మె నిర్వహిస్తామని మండల కోఆర్డినేటర్ కత్తి వాసుదేవరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ సెక్రటరీలు శాంతియుత సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శాంతియుత నిరవధిక సమ్మె నిర్వహించారు. అనంతరం ఆమర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, దిరావత్ సురేష్ నాయక్, పల్ల ప్రవీణ్ ,ఆది, రమేష్, కళ్యాణి, శారద, శోభన్ ,రాంబాబు పాల్గొన్నారు.

చండూర్: తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సమ్మెకు బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, దో టి వెంకటేష్ , ఎంపీటీసీ పల్లె వెంకన్న, సర్పంచ్ అబానబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన మొహమ్మద్ సత్తార్ గుండెపోటుతో మృతి చెందారు. శనివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో

టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ మహమ్మద్ సత్తార్ మృదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరిట భారీ మోసం

- ఏడుగురు వద్ద 42.50 లక్షల వసూలు
- పోలీసుల ఆశ్రయించినా జరగని న్యాయం
- విలేకరులకు వివరాలు వెల్లడించిన బాధితులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఓ చానల్ జిల్లా రిపోర్టర్ పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి భారీ మోసానికి పాల్పడిన సంఘటన శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో వెలుగు చూసింది. మిర్యాలగూడ, వేములపల్లి మండలాలకు చెందిన ఏడుగురు బాధితుల వద్ద సుమారు 42.50 లక్షలు వసూలు చేసి బాధితులకు కుచ్చుటోపి పెట్టాడు. వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన కోదాటి శ్రీనివాస్ ఓ చానల్లో జిల్లా రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి తెలిసిన స్నేహితులు, ఇతరుల వద్ద రైల్వే, జ్యూడిషల్ శాఖలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశాడు. వేములపల్లి మండలం రావులపెంటకు చెందిన కందుల నాగిరెడ్డి అతని కుమారులకు వినయ్ రెడ్డి, విజయ్ సాగర్ రెడ్డిలకు రైల్వే శాఖలో సీడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని 2017లో మూడు లక్షలు, 2020లో ఎనిమిది లక్షలు, 2021లో ఐదు లక్షలు.. మొత్తం 16 లక్షలు వసూలు చేశాడు. రైల్వే శాఖ నుండి నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించి ఉద్యోగాలు వచ్చాయని నమ్మబలికి వారితో ఆయా రైల్వేస్టేషన్లో పనులు చేయించి రెండు నెలలపాటు బ్యాంకులలో జీతాలు జమ చేశాడు. దీని నమ్మిన మరికొందరు మంగాపురానికి చెందిన జేరిపోతుల జానకి రాములు, మిర్యాలగూడ పట్టణానికి జాటోవత్ శంకర్ నాయక్(ఒక లక్ష), వేములపల్లి మండలం మొలకపట్నానికి చెందిన బొడ్డు సందీప్ (11 లక్షలు), అదే గ్రామానికి చెందిన బొమ్మగాని జానకి రాములు వద్ద (ఒక లక్ష) చిల్వెల మండలం వట్టి ఖమ్మంపాడు చెందిన వీరమల్ల మహేష్(9.50 లక్షలు) తోపాటు మంగాపురానికి చెందిన జెరిపోతుల జానకి రాముల వద్ద (3 లక్షలు) మొత్తంగా 25.50 లక్షలు వసూలు చేశాడు. ఉద్యోగాలు నకిలీవని తేలడంతో అప్రమత్తమైన బాధితులు ఇచ్చిన డబ్బులు వసూలు కోసం అతనిపై ఒత్తిడి చేశారు. వేములపల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా బాధితులు ఫిర్యాదు చేశారు. డబ్బు తిరిగి ఇవ్వాలని పలుమార్లు ఒత్తిడి చేయగా తాను ఇవ్వలేనంటూ.. ఏం చేసుకుంటారో చేసుకోమంటూ బెదిరింపులకు దిగడంతో గత్యంతరం లేక బాధితులు శనివారం డీఎస్పీని ఆశ్రయించారు. అంతకుముందు విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన కోదాటి శ్రీను పై చట్టరీత్య చర్య తీసుకుని మా డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు కోరారు.

మద్యం మత్తులో తంబాకు కోసం కార్మికుడి హత్య

నిందితుడు అరెస్టు
వివరాలు వెల్లడించిన డీఎస్పీ
నవతెలంగాణ-మిర్యాలగూడ

మద్యం మత్తులో సాటి కార్మికున్ని మరో కార్మికుడు దారుణంగా హత్య చేశాడు. కేవలం తంబాకు ఇవ్వలేదని కారణంతో బండరాయితో కొట్టి చంపినట్లు, నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ వెంకట గిరి తెలిపారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రఘునందన్ రామ్ అనే కార్మికుడు కార్పెంటర్ గా పనిచేస్తున్నాడు బీహార్ రాష్ట్రానికి చెందిన ఓం ప్రకాష్ గుప్తా అనే కార్మికుడు వెల్డింగ్ హెల్పర్ గా పనిచేస్తున్నారు. ఇద్దరు మంచి స్నేహితులు ప్రతిరోజు కలిసి మద్యం సేవించేవారు పనిచేసిన తర్వాత వచ్చిన కూలి డబ్బులతో ఇద్దరు కలిసి రోజు మద్యం సేవించేవారు అలా మూడు రోజులుగా పనికి వెళ్లకుండా మద్యం సేవిస్తూ తిరుగుతున్నారు ఈ నెల 26న ఫుల్లుగా మద్యం సేవించిన ఇద్దరు తిరిగి గదికి వెళ్లే క్రమంలో తంబాకు ఇవ్వమని రఘునందన్ రామ్ కు ప్రకాష్ గుప్త కోరగా నిరాకరించాడు. పైగా అసభ్య పదజాలంతో తిట్టడంతో ప్రకాష్ గుప్తా ఆగ్రహంతో రాయితో కొట్టాడు. బండ రాయితో బలంగా కొట్టడంతో రఘునందన్ రామ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు పలు కోణాల్లో విచారణ జరిపారు. మద్యం మత్తులో ఉన్న ఓం ప్రకాష్ గుప్తా కేవలం తంబాకు ఇవ్వలేదనే కారణంతో రఘునందన్ రామ్ ను బండరాయితో కొట్టి చంపినట్టు నిర్ధారించిన పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఈ కేసును చేదించిన రూరల్ సీఐ సత్యనారాయణ ఎస్సైలు రవికుమార్ నరసింహులు, పోలీస్ సిబ్బందిని అభినందించారు ఈ సమావేశంలో టూ టౌన్ సిఐ పోలీస్ సిబ్బంది హరిబాబు, నరేష్, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్, గోపయ్య, రాజారాం, సతీష్, తోట భాస్కర్, ఖయ్యూం, రషీద్, వెంకట్ తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సూపరింటెండ్ డాక్టర్ రాములునాయక్, అధ్యక్షుడు ఎన్‌వీటీ సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, డాక్టర్ రవి, డాక్టర్ హరిప్రియ, భాస్కర్ రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, రాక్ స్టార్ రమేష్, కరాటే మాస్టర్ శ్రీను, ఖాజా, డాన్స్ మాస్టర్ జగన్, జగదీశ్వరా చారి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కోతికి అంత్యక్రియలు

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతిచెందిన కోతికి శనివారం మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామస్తులు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంపెల్లి నాగరాజు ఆధ్వర్యంలో డప్పు చప్పులతో, కోతి మృతదేహాన్ని ట్రాక్టర్‌పై తీసుకెళ్లి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మెండు తిరుపతి రెడ్డి, గ్రామ పెద్దలు రాములు, రామస్వామి, వెంకటయ్య, యూత్ కమిటీ సభ్యులు రమేష్, సుమన్, రవి, రఘు, గణేష్, అంజి, బిక్షమచారి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఓటరు నమోదుకు సహకరించండి

నవతెలంగాణ-నకిరేకల్

నూతన ఓటర్ల నమోదు కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి కోరారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల నమోదు కార్యక్రమం సందర్భంగా అఖిలపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటర్గా నమోదు చేయించుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఒక వ్యక్తి రెండు మూడు చోట్ల కాకుండా ఒకే చోట ఓటు హక్కు ఉండేలా చూసుకోవాలన్నారు మృతి చెందిన వారి ఓట్లు, ఒకటికంటే ఎక్కువ చోట్ల ఉన్న వారి ఓట్లను తొలగించేలా అందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఏఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమన్వయానికి అభినందనలు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య
నవతెలంగాణ-నకిరేకల్

మహాత్మా గాంధీ యూనివర్సిటీ, నల్లగొండ జిల్లా నడిబొడ్డున కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన సభ విజయవంతమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూనకిరేకల్ నియోజకవర్గం నుంచి వేలమంది కార్యకర్తలు, నిరుద్యోగులు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ నార్కెట్ పల్లి ఫ్లై ఓవర్ దగ్గరకు చేరుకుని ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లో జరిగిన రేవంత్ సభ ముగింపు వరకూ రాత్రి 10గంటలైనా కార్యకర్తలు సమన్వయంతో ఉండి విజయవంతం చేశారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బైక్ ర్యాలీలు నిర్వహించి, వేలాది మంది కార్యకర్తలను సమీకరించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా నాయకులను అభినందించారు. ఈ సమావేశంలో టీపీసీసీ డెలికేట్ సుకరబోయిన నర్సింహ యాదవ్, సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, జటంగి వెంకటనర్సయ్య యాదవ్, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని వెంకన్న, కొమ్ము యాదయ్య, ఆవుల వేణు, మహిళా నాయకులు కొండ అంజమ్మ, సురిగి జ్యోతి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కార్యదర్శుల సంఘం నాయకులు జైహింద్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు జూనియర్ కార్యదర్శులు నిర్వహించిన నిరవధిక రెండవ రోజు ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం నాయకులు శిరీష, నగేష్,కోటయ్య ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

డిపో ఎత్తివేతను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

స్వాతంత్రానికి పూర్వం నార్కట్‌పల్లిలో నిర్మించిన ఆర్టీసీ బస్సు డిపో ఎత్తివేతకు, డిపోలో తగ్గిన బస్సులకు స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలని, ఎత్తివేతను ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ జీప్ జాత మూడవరోజు శనివారం నార్కట్‌పల్లి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి బస్ డిపో వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలు దాదాపు 10 మండలాలకు సంబంధించిన విద్యార్థులు బస్సు పాసుల ద్వారా కాలేజీలకు పోకుండా చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, చిట్యాల మండల కార్యదర్శి ఎండీ. అక్బర్, నకిరేకల్ మండల కార్యదర్శి గౌను లక్ష్మీనరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు ఏనుగుల యోగేందర్ రెడ్డి, నార్కట్‌పల్లి పట్టణ కార్యదర్శి శ్రీపతి స్వామి, తోడుసు సైదులు, బీసీ సంఘం మండలాధ్యక్షుడు రావుల చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో వార్షికోత్సవ బొడ్రాయి పండుగ ఐదవ వార్షికోత్సవం వేడుకలు, సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్మించిన ఎల్లమ్మ తల్లి దేవాలయ పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకన్న , అద్దెల లింగారెడ్డి, బట్టు ఐలయ్య, పాలకవర్గ సభ్యులు, రాములమ్మ భీమయ్య గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మహోత్సవ కరపత్రం విడుదల

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి సమీపంలోని బాల నరసింహ స్వామి దేవస్థానంలో, మే నెల 5వ తేదీన జరిగే కళ్యాణ మహోత్సవ కరపత్రాన్ని శనివారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, దేవస్థాన చైర్మన్ కాకులారపు బోర్ర రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సిల్వేరు శేఖర్, జిట్ట బొందయ్య, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, దాసరి నరసింహ, ఇమ్మడి వెంకన్న, గంటా శ్రీనివాసరెడ్డి, అమ్మ రోజు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-చండూర్

రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు లారీల్లో ఎగుమతి చేయాలన్నారు. తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ఆయన వెంట తాసిల్దార్ అర్చన రెడ్డి,సిబ్బంది ఉన్నారు.

కృష్ణా యాజమాన్య బోర్డును రద్దు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం
నవతెలంగాణ-నాంపల్లి

కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిపై ఏర్పాటుచేసిన యాజమాన్య బోర్డును వెంటనే రద్దు పరచి తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలను తేల్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం చేపట్టిన సిపిఐ పాదయాత్ర శనివారం నాంపల్లి మండల కేంద్రం నుండి పెద్దాపురం రాందాస్ తండా నర్సింహులగూడెం మీదుగా చండూరు మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర విభజన సందర్భంగా కృష్ణ నదిలో తెలంగాణకు 411 టీఎంసీల నీటి కేటాయింపులు దక్కాల్సి ఉండగా ప్రస్తుతం 200 టీఎంసీలకే పరిమితం కాగా మిగులు జలాలని వాడుకునేందుకు నలగొండ మహబూబ్ నగర్ జిల్లాల్లో చేపడుతున్న పాలమూరు రంగారెడ్డి ఎస్ఎల్బీసీ డిండి ఎత్తిపోతల పథకాలకు అనుమతులు లేవనే పేరుతో కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులు చూపుతూ నిర్మాణాలను అడ్డుకుంటుందని ఆరోపించారు. నాంపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో రైతులతో కలిసి పలు సమస్యలు విన్నవించగా జిల్లా అధికారులకు ఫోనులో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ పాదయాత్రలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, కే శ్రీనివాస్, బి గాలయ్య, జి రామచంద్రం, టి వెంకటేశ్వర్లు, రమ, ఎస్ రమేష్, దుబ్బాక భాస్కర్, చాపల శ్రీను, భిక్షం రెడ్డి, మురళీకృష్ణ, బూడిద సురేష్, వెంకటయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిపై ఏర్పాటుచేసిన యాజమాన్య బోర్డును వెంటనే రద్దు పరచి తెలంగాణ కు దక్కాల్సిన నీటి వాటాలను తేల్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం చేపట్టిన సిపిఐ పాదయాత్ర శనివారం 200 కిలోమీటర్లు పూర్తి చేసుకొని 10వ చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చేరుకున్నఅనుకున్న సందర్భంగా చండూరు మండల సిపిఐ శ్రేణులు పాదయాత్ర బృందానికి ఘనస్వాగతం పలికారు. తుమ్మలపల్లి తిమ్మారెడ్డి గూడెం ధోని పాముల గ్రామాలలో శనివారం పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడారు. ఈ పాదయాత్రలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి కే శ్రీనివాస్ బి గాలయ్య జి రామచంద్రం,టి వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్, దుబ్బాక భాస్కర్, చండూర్ సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, రామలింగం, యాదయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కంచుకట్ల సుభాష్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-మర్రిగూడ

మండలం నామపురం గ్రామానికి చెందిన రాష్ట్ర ఫ్లోరోసిస్ విముక్తి సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ శనివారం ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ బోర్డు కమిటీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా తమిళనాడులోని హోసూర్ లో ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సుభాష్‌కు అభినందనలు తెలిపారు.

క్యాంటీన్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నిమ్మ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన క్యాంటీన్ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.